సూర్య
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 01 మార్చి 2024 | పేజీలు 8



వైకుంఠ నాథుడి అలంకారంలో భక్తులను పెద్దశేషు వాహనంపై కనువిందు చేసిన **కళ్యాణ వెంకన్న**

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**చంద్రగిరి, మేజర్ న్యూస్...** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు గురువారం రాత్రి 7 నుండి 8 గంటల వరకు పెద్దశేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు పరమపద వైకుంఠ నాథుడి అలంకారంలో కటాక్షించారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ స్వామి అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని సేవించుకున్నారు.వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గోపీనాథ్, టీటీడీ ఆగమ సలహాదారు మోహన రంగాచార్యులు, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కార్వేటి నగరానికి

## పూర్వ వైభవం తీసుకొస్తా

**ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి**



3లో..

మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

## ఒంగోలు "సిద్ధం" సభను విజయవంతం చేద్దాం

**టీటీడీ చైర్మన్,ఎమ్మెల్యే భూమన పిలుపు**




మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన

8లో..

# పుంగనూరులో కుదరని సయోధ్య

**టీడీపీ అభ్యర్థి ఎంపికలో మీన మేషాలు...చల్లాకు మార్పు తప్పదా**



**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)** పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవరనే విషయమై రాజకీయ వర్గాలలో జోరుగా చర్చ జరుగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోటీ అనివార్యం. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. పుంగనూరు నుండి మూడు పర్యాయాలు గెలుపొందిన పెద్దిరెడ్డి నాలుగో పర్యాయం కూడా గెలుపు సాధించడానికి సిద్ధమవుతున్నారు. తెలుగుదేశం పార్టీలో మాత్రం ఎలాంటి చలనం కనిపించడం లేదు. అభ్యర్థిగా ఎవరిని ఖరారు చేస్తారన్న విషయమై ఉత్కంఠ కొనసాగుతోంది.తొలుత పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట. ఆ నియోజకవర్గంలో నుంచి నూతనకాల్వ రామకృష్ణారెడ్డి వరుసగా మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తర్వాత రెండు పర్యాయాలు ఆయన కుమారుడు అమర్నాథరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నియోజకవర్గం విభజన జరిగిన నాటి నుంచి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఎదురుగాలి ప్రారంభమైంది. నియోజకవర్గానికి బలమైన నాయకత్వం లేకపోవడంతో అక్కడ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజయకేతనం ఎగరేస్తున్నారు. అమర్నాథ్ రెడ్డి పలమనేరుకు వెళ్ళడంతో పుంగనూరులో నాయకత్వ లేమి ఏర్పడింది. ఈ విషయంలో చంద్రబాబు నాయుడు వరుస ప్రయోగాలు చేస్తున్నారు. ఒకసారి బీసీ అభ్యర్థి వెంకటరమణ రాజును, మరోసారి మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మరదలు అనీషా రెడ్డిని బరిలోకి దించారు. ఎన్నికల కాగానే ఆమెను తప్పించి పులిచెర్లకి చెందిన చల్లా బాబుకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు.



### జనసేన, టీడిపి, వైసిపి బిజెపికి బానిసలు

**మీడియా సమావేశంలో తులసి రెడ్డి**

8లో..



### ముస్లింలకు వైసీపీలో తగిన ప్రాధాన్యత

**ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి**

4లో..



### కాపుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యం

**తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి**

3లో..



శివరాత్రి బ్రహ్మోత్సవాలలో

# సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత

**ఏ ఒక్క బాల్య వివాహం కూడా జరగరాదు**

**ప్లాస్టిక్ రహిత బ్రహ్మోత్సవాలు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా జి. లక్ష్మీ శ**

**అన్నదానంలో భక్తులతో పాటు భోజనం చేసిన కలెక్టర్ డా.జి.లక్ష్మీ శ**

**బ్రహ్మోత్సవంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు: జిల్లా ఎస్.పి మలిక గర్గ్**




అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్, ఎస్పీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు ప్రాధాన్యతగా, మహాశివరాత్రి, రథోత్సవం, కళ్యాణం , గిరి ప్రదక్షిణ రోజుల్లో భక్తులు అధికంగా రానున్న సందర్భంగా ఏర్పాట్లు పకడ్బ ందీగా వుండాలని, పర్యావరణ హితంగా ప్లాస్టిక్ రహిత బ్రహ్మోత్సవాలు నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. దేవస్థానం పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడు తూ బ్రహ్మో త్సవాలు ఘనంగా నిర్వహిం చాలని, బ్రహ్మోత్సవాలలో వివిధ అవసరా లను వివ రించి అధికారులకు ప్రత్యేక సూచనలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు.

3లో..

# 3న పల్స్ పోలియో

**5 సంవత్సరం లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి**

**జిల్లా నోడల్ అధికారి వ్యాధినిరోధక టీకాల అధికారి పర్యవేక్షణ చేయాలి**

**పోలియో లేని సమాజ స్థాపనే లక్ష్యం...**



పల్స్ పోలియో బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ షన్మోహన్

### కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** మార్చి 3 వ తేదీన 0-5 సంవత్సరం లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు మార్చి 3 వ తేదీన జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమనకు సంబంధించి బ్యానర్ లు పోస్టర్స్ లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 3 వ తేదీన 0-5 సంవత్సరం లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని, పోలియో చుక్కలు వేయించు కొనేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.

మిగతా 3 లో

మొదటిపేజీతరువాయి....

## పుంగనూరులో కుదరని సయోధ్య

దీంతో నియోజకవర్గానికి సుస్థిరమైన నాయకత్వం కరువైంది.మంత్రి రామచంద్రారెడ్డి వంటి బలమైన నేత ఉన్న నియోజకవర్గంలో ఆయనను కట్టడి చేయడంలో చంద్రబాబు విఫలమయ్యారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. సొంత పార్టీలో కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. బలమైన ప్రత్యర్థి ఉన్న నియోజకవర్గంలో సంవత్సరానికి ముందే బలమైన అభ్యర్థిని ఖరారు చేయాల్సి ఉందని భావిస్తున్నారు. అయితే, ఎన్నికలకు 40 రోజుల సమయం మాత్రమే ఉన్నా, ఇప్పటివరకు సరైన నిర్ణయం తీసుకోలేదు. మీన మేషాలు లెక్కిస్తూ, ప్రత్యర్థినీ మరింత బలవంతం చేస్తున్నారు. గతంలో రామచంద్ర రెడ్డి పైన పోటీ చేసిన బిసినేత వెంకటరమణ రాజు చంద్రబాబు మీద అలిగి వైసీపీలో చేరారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అనిషారెడ్డిని అర్థాంతరంగా తప్పించడంతో ఆమె పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. చంద్రబాబు నాయుడు పుంగనూరు చంద్రబాబు రాక సందర్భంగా ప్రస్తుతం నియోజకవర్గ ఇన్చార్జి చల్లా బాబు అనుసరించిన వ్యూహం కారణంగా నవ్వుల పాలయ్యారు. చంద్రబాబుతో పాటు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వెయ్యి మందికి పెగా కేసులు పెట్టించుకున్నారు. రెండు, మూడు నెలల పాటు అజ్ఞాతంలో గడిపారు. చంద్రబాబు కూడా అరెస్టు అయ్యారు. 150 మంది మీద పోలీసుల రౌడీషీట్లు తెరచారు. అందులో నియోజకవర్గ ఇన్చార్జి చల్లా బాబు కూడా ఉన్నారు. రానున్న ఎన్నికలలో అతనిని అభ్యర్థిగా ప్రకటిస్తే రౌడీ షీట్ కారణంగా నియోజకవర్గంలో తిరగకుండా పోలీసులు అదుపులోకి తీసుకునే ప్రమాదం ఉంది.ప్రస్తుతం పుంగనూరు అసెంబ్లీ టికెట్టును గత ఎన్నికల్లో పోటీ చేసిన అనీషా రెడ్డి తో పాటు నియోజకవర్గ ప్రస్తుత ఇంచార్జ్ చల్లా బాబు, సోమలకు చెందిన సురేష్ ఆశిస్తున్నారు. అయితే చంద్రబాబు ఏ విషయం తేల్చలేదు. ఇటీవల అనీషా రెడ్డి, శ్రీనాథ రెడ్డిలు చంద్రబాబు నాయుడును కలవగా ఆప్యాయంగా పలకరించారు. అయితే టికెట్ విషయమై ప్రస్తావించలేదు. అలాగే చల్లా బాబు రెండు మూడు పర్యాయాలు కేంద్ర పార్టీ కార్యాలయానికి వెళ్లినా, చంద్రబాబు ఆయన ఇంటర్వ్యూ కూడా ఇవ్వలేదు. ఫలితంగా టికెట్టు ఎవరికి ఖరారు చేస్తారన్న ఆసక్తి నెలకొంది.

### శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో
## కన్నడ సూపర్ స్టార్ రిషబ్ శెట్టి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**కాళహస్తీశ్వర స్వామి అమ్మ వార్ల దర్శనానికి కన్నడ సూపర్ స్టార్ రిసబ్ శెట్టి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక రాహు కేతు పూజ దర్శన అనంతరం వేద పండితులచే ఆశీర్వాదం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తికే ప్రఖ్యాతిగాంచిన కలంకారి కందువాను స్వామి ప్రతిమను అందజేసి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానం అందజేశారు.



సూపర్ స్టార్‌తో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

## రాబోవు ఎన్నికలలో అందరు సమన్వయంతో విధులు నిర్వహించాలి

### - జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య



మాట్లాడుతున్న రెవెన్యూ అధికారి పుల్లయ్య

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**రాబోయే సార్వత్రిక ఎన్నికల ను అధికారులు అందరు సమన్వయం చేసుకొని జిల్లాలో ఎన్నికలను విజయవంతం గా నిర్వహిద్దామని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక డీఆర్డీఏ సమావేశం హల్ నందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివయ్య తో కలసి 2024 సార్వత్రిక ఎన్నికల లో నిర్వహించవలసిన బాధ్యతల పై నోడల్ ఆఫీసర్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల ను అధికారులు అందరూ సమన్వయం చేసుకొని జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహిదామన్నారు. ఎన్నికల నిర్వహణకు 16 టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంక పై ప్రతి రోజు మధ్యాహ్నం నుంచి నోడల్ ఆఫీసర్లుతో పాటు వారికి కేటాయించిన సహాయక సిబ్బందితో కలసి ఎలక్షన్స్ పనులు చేయవలసి ఉంటుందని తెలిపారు.ఎన్నికల సమయంలో ఏరోజు పని ఆరోజే చేయవలసి ఉంటుందని,అదేవిదంగా రిపోర్ట్లు కూడా ఆ రోజే పంపవలసి ఉంటుందని,అయితే రిపోర్ట్ లు ఆర్ ఓ నుండి మాత్రమే పంపించాలని తెలిపారు. ఎక్కువ ఫిర్యాదులు యం సి సి కి వస్తాయని వాటిని బాధ్యతగా తీసుకొని పనిచేయాలన్నారు.అందరికి శిక్షణా ఇవ్వడం జరుగుతుందని, ఎలక్షన్స్‌లో ఎలాంటి పొరపాట్లు కు తావు ఇవ్వవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా క్రమశిక్షణతో పని చేయాలన్నారు. జిల్లాకు సంబంధించి 7 నియోజ కవర్గాలు ఒక్క పార్లమెంట్ నియోజకవర్గం కు సంబంధించి రిఎర్టులు పంపవలసి ఉంటుందన్నారు.మీ క్రింది స్థాయి సిబ్బంది నుండి రిపోర్టులు తెప్పించుకుని పై స్థాయి అధికారులకు పంపించాలన్నారు.మీరు అందరు రాబోయే ఎలక్షన్స్‌లో సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహిదామని తెలిపారు. మీకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎలక్షన్స్‌లో పని చేయడం అదృష్టమన్నారు. ఈ సమావేశంలో 16 నోడల్ ఆఫీసర్స్ టీమ్స్ వారికి కేటాయించిన సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాల పై అవగాహన అవసరం

### సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్. ఐ.కరుణ్‌కుమార్



మాట్లాడుతున్న సివిల్ జడ్జి డా.కరుణ్‌కుమార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**భారత రాజ్యాంగం లో పిల్లల కు కల్పించిన చట్టాల పై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్. ఐ. కరుణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు మండల విద్యాశాఖ అధికారి సెల్వరాజ్,ప్రిన్సిపాల్ సాగరిక లతో కలిసి పట్టణం లోని శ్రీ చైతన్య స్కూల్ నందు 7 వ తరగతి 8 వ తరగతి చదివే విద్యార్థులకు చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో పిల్లలకు కల్పించిన చట్టాలపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కు సంబంధించి విద్యార్థు లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండి మంచి అలవాట్లు అలవాటు చేసుకోవా ల ని, అప్పుడే వారు ఉన్నత స్థాయికి వెళ్ళడానికి అవకాశము ఉంటుందని తెలిపారు. విద్యార్థి దశ నుండి సమాజంలో జరుగుతున్న పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మంచికి దగ్గరగా ను చెడుకు దూరంగా విద్యార్థులు ఉండలని చూచించారు. విద్యార్థి దశ నుండి ఒక్క గోల్ పెట్టుకొని దానిపై దృష్టి పెట్టి గోల్ రిచ్ కావాలన్నారు. దేశంలోని గొప్ప నాయకుల శాస్త్రవేత్తల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని విద్యార్థులకు సూచించారు. క్లాస్ రూమ్ లోని పాటల పైనే కాకుండా బయట సమాజంలో జరుగుతు న్నటు వంటి వివిధ అంశాలపై విద్యార్థులు అవగాహన చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఉన్నటువంటి హక్కులు విద్యా చట్టం గురించి విద్యార్థులు పూర్తి అవగాహనతో ఉండాలి అన్నారు. అనంతరం ఇటీవల నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు మెమెంటోస్ మెరిట్ సర్టిఫికెట్లు ను జడ్జి విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన తిరుపతి భవన నిర్మాణ కార్మికులు ధర్నా




నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

**తిరుచానూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:...**రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి వారి ప్రాణాలతో చెలగాటం ఆడటం ఎంతవరకు సమంజసమని ఏ.ఐ.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రాధాకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి కలెక్టరేట్ వద్ద గురువారం ఏ.ఐ.టీ.యూ.సీ అనుబంధ సంస్థ ఏ.పీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తిరుపతి భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథగా ఏ.ఐ.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సమస్యలు 2018 నుండి ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 17 తెచ్చి కొట్లాది రూపాయలు జగన్మోహన్ రెడ్డి నవరత్నాలకు మళ్లించుకొని సంక్షేమ బోర్డు నిధులు దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. 1996 చట్ట ప్రకారం భవన నిర్మాణ కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అందవలసి ఉండగా ప్రభుత్వం వారికి మొండి చూపిస్తోందని ఆగ్రహించారు.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య ఏఐటిసి జిల్లా నాయకులు ఎన్ శివా కేవైరాజా సిహెచ్ శివ వైఎస్ మనీ భవన నిర్మాణ కార్మికులు నగర అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు రిబాబు శెట్టిపల్లి రవి చంద్రబాబు శ్రీనివాసులుఆదం వీరయ్య బుల్లెట్ వెంకటేష్ తిరుమలయ్య కేశవ అర్జున్ బాలాజీహరి ఏసు పద్మనాభిరెడ్డి ప్రమీల జై రావు కొండయ్య పాల్గొన్నారు.

## జనరల్ హెల్త్ అండ్ పర్సనల్ హైజీన్ క్యాంపుకు స్పందన



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

**తిరుపతి,ఎడ్యుకేషన్,రెవెన్యూ,మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళ విశ్వ విద్యాలయం ఫార్మసి విభాగానికి చెందిన ప్రొఫెసర్ బి.ంౕమ్య కుబేర్ నేషనల్ సైన్స్ డే సందర్భంగా గురువారం గాం ధీపురం గ్రామం, తిరుపతి అంగన్వాడి పాఠశాల వద్దా జన రల్ హెల్త్ అండ్ పర్సనల్ హైజీన్ ప్రోగ్రామ్ ( క్యాంపు) ని ర్వహించటం జరిగింది. ప్రోగ్రాం లో డాక్టర్ జి. శ్రేష్ట (డ్యూ టీ ఫిజిషియన్ ,మధురి రెమిడీస్ హాస్పిటల్ తిరుపతి) పా ల్గున్నారు.వ్యక్తిగత స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను వివరించి, స్తన గర్భాశయ క్యాన్సర్ గురించి అవగాహన కలిపిం చా రు.ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గర్భావస్థ లో సంరక్షణ పోషణ గురించి వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుస రించడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులు నివారించ వచ్చు, మా నసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని తెలిపారు,బీపీ హార్ట్ రేట్ చెక్ చేయటం జరిగింది.ఈ ప్రోగ్రామ్ లో అధ్యాప కురాలు, విద్యార్థులు, పిల్లలు, మహిళలు అంగన్వాడీ టీచర్లు పాల్గున్నారు.

### గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను



నివాళులు అర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

## పరామర్శించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్...**రామచంద్రాపురం మండలంలోని నెన్నూరు గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి(80) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం నెన్నూరు గ్రామానికి చేరుకుని గోపాల్ రెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారికి అన్నివిధాల అం డగా ఉంటానని బరోసా ఇచ్చారు. ఆయన వెంట మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,సర్పంచ్ అనసూయమ్మ ఉన్నారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి వలసల వెల్లువ

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ సమక్షంలో గురువారం స్థానిక 36వ డివిజన్లో మాజీ కార్పొరేటర్ గుణశేఖర్ నేతృత్వంలో వంద మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుంజాల జగన్మోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరే ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ చిత్తూరు నియోజకవర్గంలో అనేక మంది తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. భవిష్యత్తు గ్యారెంటీ



పార్టీలోకి ఆహ్వానిస్తున్న గురుజాల

# శివరాత్రి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత

మొదటి పేజీతరువాయి....



సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్

ఆలయ స్వామినాథ్ గురుకుల్ ఆలయ సాంప్రదాయాలను వివరించారు. గురువారం ఉదయం స్థానిక శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలోని త్రినేత్ర అతిథి గృహములో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు 2024 నిర్వహణపై వివిధ శాఖల సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ , ఎస్.పి మలిక గర్గ్ వారు ఆలయ చైర్మన్, ట్రైనీ ఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్, కార్యనిర్వహణ అధికారి నాగేశ్వర్ రావు ,ఆర్డీఓ శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి, పాలక మండలి సభ్యులతో కలసి జిల్లా అధికా రులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతిలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఎంతో ప్రాధాన్యత ఉందని, మహా శివరాత్రి బ్రహ్మో త్సవాలు - 2024 ను పకడ్బందీగా సమన్వయంతో నిర్వహించాలని, సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, గత బ్రహ్మోత్సవాల అనుభవాలను, ఎదు ర్కొన్న ఇబ్బందులు గుర్తించి వాటిని అధిగమించి ఘన ంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మునిసిపల్ శాఖ వారు సమన్వయంతో పూర్తిస్థాయిలో నగరం, ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, త్రాగునీరు , దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. పోలీస్ శాఖ ఎలాంటి చిన్నపాటి సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు, భక్తులకు భద్రత , పార్కింగ్, వాహనాల మళ్లింపు వంటివి చూడాలని అన్నారు. ప్రతి చోటా సూచిక బోర్డులు ఏర్పాటు చేయగలిగితే భక్తులకు సమాచారం పూర్తిగా తెలుస్తుంది. అన్నదానం వంటివి సూచించిన ప్రదేశాల్లో మాత్రమే ఏర్పాటు కావాలని అన్నారు. రెవెన్యూ యంత్రాంగం ప్రోటోకాల్ , పోలీస్ తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలి అన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ఐసిడిఎస్, పోలీస్ ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.లింగోద్భవం మహాశివరాత్రి కి ప్రత్యేక బందోబస్తు, భద్రత ముఖ్యమని అన్నారు. మెడికల్ క్యాంపులు, 108 అందుబాటులో వుండాలని అన్నారు. ఆర్టిసి బస్సులు భక్తుల సౌకర్యం సరిపడా ఉండాలి, వాహనాల ఫిట్ నెస్ సర్టిఫికెట్ వుండాలి, విద్యుత్ అంతరాయం కలగరాదు అన్నారు. కమాండ్ కంట్రోల్‌లో అన్ని శాఖల అధికారులు వుండాలని అందిన సమాచారానికి సత్వరమే స్పందించి వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఫైర్ అధికారులు దేవాలయంలో అన్ని పరికరాలు సర్టిఫై చేయాలి అన్నారు. సెల్ ఫోను సిగ్నల్ లు సరిపడా ఉండేలా సంబంధిత నెట్వర్క్ ల స్టైంత్ పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎకో ఫ్రెండ్లీ పర్యావరణ హితం పండుగగా బ్రహ్మోత్సవాలు జరగాలి అని, ప్లాస్టిక్ వాడకం ఉండరాదు అని, ఫ్లెక్సీలు నియంత్రించాలని, ప్లాస్టిక్ పై అధికారులు ఎన్ఫోర్స్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకొరకు అన్ని వర్గాల వారు సహకరించాలి అని కోరారు. స్వీప్ ఓటర్ అవేర్నెస్ స్టాల్, దిశా స్టాల్, ఆరోగ్యశ్రీ కౌంటర్, మాతా శిశు సంరక్షణ సలహా కేంద్రం తదితరములు ఉండాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో వైద్య సిబ్బందికి సంబంధించిన ఒక ఎఎన్ఎం మందులు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాలి అని తెలిపారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ నిర్దేశించిన ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ జరగాలి, ఆలయ సిబ్బంది, అధికారులకు గుర్తింపు కార్డులు లేదా పాస్ వుండాలి, లేకుంటే అనుమతి వుండదు అని అన్నారు. కమాండ్ కంట్రోల్, అవసరమైన చోటల్లా సి.సి కెమెరాలు ఏర్పాటు ఉండాలని అన్నారు. స్విమ్మర్స్ అవసరం ఉంటుందని తెలిపారు. సమావేశ అనంతరం కలెక్టర్ కాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ దేవిని దర్శించుకుని, ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్లు తదితరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అన్నదానంలో చైర్మన్, ఈఓ తదితరులతో, భక్తులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.ఈ సమన్వయ సమావేశంలో పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, పోలీస్ అధికారులు అదనపు ఎస్పీ లు రాజేంద్ర, కుల శేఖర్, విమల కుమారి, డిఎస్పీ ఉమా మహేశ్వర రెడ్డి, జిల్లా

## మార్చి 3 న పోలియో చుక్కలు

పోలియో చుక్కలు వేసుకోని పిల్లలకు 4,5 తేదీలలో ఇంటింటికి వెళ్లి వేయడం జరుగుతుందనన్నారు. ఇప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపల పిల్లలకు విధిగా అదనంగా ఈ పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా పోలియో లేని సమాజ స్థాపనే లక్ష్యమన్నారు.జిల్లా మొత్తం మీద 69 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అర్బన్ కేంద్రాల పరిధిలో 8 మంది ప్రోగ్రాం అధికారుల ద్వారా 142 రూట్లలో 1,415 కేంద్రాల ద్వారా 20,9971 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు..ఇందులో149 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించడం జరిగిందని,వీటిని మొబైల్ బూత్ ల ద్వారా కవర్ చేయడం జరుగుతుందనన్నారు వీటిని అన్నింటిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లా నోడల్ అధికారి వ్యాధినిరోధక టీకాల అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. రవి రాజు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ రెడ్డి, డి పి ఎం ఓ డా. హర్షవర్ధన్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. సుదర్శన్, మున్సిపల్ ఆఫీసర్ డా. లోకేష్, ఎన్సిడి కోఆర్డినేటర్ డా. శిరీష, డెమో జయ రాముడు, ఏపీడిమియాలజిస్ట్ శ్రీవాణి, హెల్త్ ఎడ్యుకేటర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## కాపుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యం

**తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కాపుల ఆత్మీయ సమావేశం శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపులను రాజకీయంగా ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత బొజ్జల గోపాల కృష్ణారెడ్డిదని, ఎంతో మందిని ట్రస్ట్ బోర్డు చైర్మన్లు గా, కౌన్సిలర్లు గా, మున్సిపాలిటీ చైర్మన్ గా అవకాశం కల్పించి ఎన్నో పదవులు ఇచ్చారు. కాపుల అభివృద్ధి జరిగిందంటే అది ఒక తెలుగుదేశం పార్టీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డితోనే అని, మరి నేడు కాపులపై దాడులు దౌర్జన్యాలు చేస్తూ వారిని హింసిస్తున్న ఘనత ఒక వైసీపీకే దక్కిందని తెలిపారు, తెలుగుదేశం ప్రభుత్వంలో కాపులకు కాపు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో రుణాలను మంజూరు చేసిన ఘనత బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని రాబోయే ఎన్నికలలో వారి ఆశయ సాధన కోసం పనిచేస్తున్న నన్ను మీ అందరి మంచి మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీయో చుక్కలు తప్పనిసరి

**డిప్యూటీ తహసీల్దార్**



సూచనలు ఇస్తున్న డిప్యూటీ తహసీల్దార్

**సోమల, మేజర్‌న్యూస్:** 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలం దరికీ పోలీయో చుక్కలు తప్పని సరిగా వేయించాలని డిప్యూటీ తహసీల్దార్ రామ్మూర్తి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్సీలో మండల టాస్క్ ఫోర్స్ టీం సభ్యులతో సమావేశం నిర్వ హించారు. మార్చి 3 వ తేదిన జరిగే పల్స్ పోలీయో కార్యక్రమం విజయవంతం చేయడానికి అందరూ సమిష్టిగా కృషి చేద్దాం మని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి పల్స్ పోలీయో చుక్కలు వేయించుకోవడం వలన కలిగే ప్రయోజనా లను వివరించారు.కార్యక్రమంలో ఎంఈఓ శివరత్నమ్మ, సోమ ల,పెద్ద ఉప్పరపల్లె, కందూరు పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి, డాక్టర్ బాలాజీ,డాక్టర్ విజయ లక్ష్మీ,సీహెచ్ఓ అమరనాథ,పీహెచ్ఎన్ ఇంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా అధికార ప్రతినిధిగా కోదండన్



కోదండన్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**వైసిపి జిల్లా అధి, కార ప్రతినిధిగా గంగాధర నెల్లూరు మండలం వీరక నెల్లూరు గ్రామానికి చెందిన వైసిపి సీని యర్ నాయకులు డి కోదండన్ ను నియమిస్తూ గురువారం వైసీపీ కార్యాలయం నుండి ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. పార్టీకి తా ను చేసిన సేవలను గుర్తించి తనకు పదవిని ఇ ప్పించిన సీఎం జగన్మోహన్ రెడ్డికి, అదేవిధంగా పదవి రావడానికి సహకరించిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు భరత్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కార్వేటి నగరాన్ని పూర్వ వైభవం తీసుకుని వస్తా



విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**రాజులు పరిపాలించిన కార్వేటి నగరాన్ని పూర్వ వైభవం తీసుకుని వస్తానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి అన్నారు. కార్వేటినగరంలోని సంస్థానా దిశలు నిర్మించిన లక్ష్మీ మహల్ టూరిజం కారిడార్ లోని విలీనం చేసినట్లు ఆయన గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కలికిరి కొండ కోటార్వేడు, కార్వేటి నగరం మండలాల్లో నూతన ఆలయాల అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు. లక్ష్మీ మహల్ ను టూరిజం కారిడార్ లో విలీనం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా, పురావస్తు శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్వేటినగరం మండలాన్ని డిప్యూటీ సీఎం దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేశారు. దాదాపు మండలంలో 21 ఆల యాలు అభివృద్ధి చేసిందా ఘనత జగన్మోహన్ రెడ్డి, ఏ ప్రభుత్వం చేయనా అభివృద్ధి వైఎస్సార్ ప్రభుత్వం మండలంలో అన్ని విధాల అభివృద్ధి చేసిందన్నారు. రాజా కుమార్ స్వామి రాజా సంస్థానా దిశలు ఆ భవనాన్ని విద్యాశాఖ అప్పగించడం, అప్పటినుంచి 76 సంవత్సరాలు పాటు విద్యార్థులు నిర్వహించి ఉన్నత స్థాయి ఎదిగారు అన్నారు. అనంతరం టూరిజం శాఖ డైరెక్టర్ రమణ ప్రసాద్ మాట్లాడుతూ పర్యటక శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రాచీన కట్టడాల చరిత్ర భావి తరాలకు తెలియజేయడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంత కృషి చేశారని, ప్రాచీన కట్టడాలు పరిరక్షణలో భాగంగా సంస్థానా దిశలు నిర్మించిన లక్ష్మీ మహల్ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ భవనం మరమ్మతులు చేయడానికి అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించిన వెంటనే నిధులు మంజూరు చేసి నిర్ణీత సమయంలో భవనాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం టూరిజం శాఖ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనజయవర్మ, టూరిజం శాఖ అధికారులు టూరిజం శాఖ అధికారులు శివకుమారి రాఘవేంద్ర, అపర్ణ, మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, తాసిల్దార్ పుష్పకుమారి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయులు రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, ఈవోపీఆర్డి లక్ష్మీపతి, పూర్వ విద్యార్థులు విజయ్ కుమార్, హేమాద్రి, పంచాయతీ కార్యదర్శి మణి, మాజీ ఎంపిటిసి అభ్యర్థి పురుషోత్తం రాజు, గ్రామస్తులు ఉన్నారు.

## విద్యార్థులకు పరిసరాల, శారీరక పరిశుభ్రత, క్రమశిక్షణల పై అవగాహన

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో,యూనిట్ 20 గురువారం స్పెషల్ క్యాంప్ క్యాంప్ ను బుచినాయుడుపల్లి గ్రామం, చంద్రగిరి మండలం నందు ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ విద్యావతి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఎస్ పి ఎం వి వి, తిరుపతి, సర్పంచ్ ఎం రవి నాయుడు, తాటి రామ్మూర్తి నాయుడు, మహిళా గ్రామ సచివాలయం మహిళా పోలీస్ త్రివేణి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రుక్మిణి,లేఖ రమణి,హాజరై ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి గ్రామస్తులు ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు తర్వాత స్కూల్ ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, శారీరక పరిశుభ్రత, క్రమశిక్షణ,వంటి అనేక విషయాలపై అవగాహన కల్పించి తర్వాత పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో విచ్చేసినటువంటి పెద్దలను గ్రామస్తులను సన్మానించడం జరిగింది. గురువారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగించబడింది




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## జీవనశైలితో దీర్ఘకాలిక వ్యాధులు నివారణ : డాక్టర్ జి.శ్రేష్ట



చికిత్సలు నిర్వహిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**జీవనశైలిని అనుసరించడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులు నివారించవచ్చు మాధురి రెమిడి హాస్పిటల్ ఫిజీషియన్ డాక్టర్ జి శ్రేష్ట తెలియజేశారు. శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఫార్మసి విభాగానికి చెందిన ప్రొఫెసర్ బి.రమ్య కుబేర్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా గురువారం గాంధీపురం అంగన్వాడీ పాఠశాలలో హెల్త్ జనరల్ హైజిన్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాధురి రెమిడి హాస్పిటల్ ఫిజీషియన్ డాక్టర్ జి శ్రేష్ట విచ్చేసి వ్యక్తిగత స్వచ్ఛత ప్రాముఖ్యతను తెలియజేస్తూ స్తన, గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కలిపించారు. ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరిస్తూ, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గర్భావస్థ లో సంరక్షణ పోషణ గురించి వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులు నివారించవచ్చు అని చెప్పారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని తెలిపారు. అనంతరం మహిళలకు బీపీ, హార్ట్ రేట్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు, విద్యార్థులు, పిల్లలు, మహిళలు, అంగన్వాడీ టీచర్లు పాల్గున్నారు.

### మాజీ మంత్రి పేర్ని నానిని
## కలిసిన స్థానిక వైకాపా నేతలు



మాజీ మంత్రి నానీని కలిసిన వైకాపా నేతలు

**వరదయ్యపాలెం,మేజర్‌న్యూస్:** వరదయ్యపాళెం మండల వైసీపీ నేతలు మంగళవారం మాజీ మంత్రి పేర్నినానిని కలిశారు.వైసీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి,వైసీపీ జేసిఎస్ కన్వీన ర్, వందయ్యపాలెం మాజీ సర్పంచ్ కే వెంకటయ్య (చిన్న) ,చిన్నపాండూరు ఉపసర్పంచ్ దేవళ్ళ మహేంద్ర లు విజయవాడలో జరుగుతున్న మేము సిద్ధం-మా బూత్ సిద్ధం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో వారు అక్కడకు విచ్చేసిన మచిలీపట్నం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని నానితో కలిసి భవిష్యత్ కార్యచరణ అంశాలపై మాట్లాడినట్లు వారు తెలిపారు.పార్టీ అధిష్టానం ఆదేశాలు పాటిస్తూ ముందుకెళ్ళాలని, రానున్న ఎన్నికలలో ఘన విజయం సాధించేలా శ్రేణుల బలోపేతానికి చేయవలసిన కృషి వివరిస్తూ పేర్ని నాని పలు సూచనలు అందించినట్లు తెలిపారు.

### సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషే కం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు. ఆలయ కమిటీ అధ్యక్షు లు లతా బాలాజీ, ప్రధా న కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్య క్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లింలకు వైసీపీలో తగిన ప్రాధాన్యత

### జగనన్న ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి పెద్ద పేట వేసింది
### 39 లక్షలతో ఆధునికరించిన ఖబరస్తాన్ ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి భూమున అభినయ రెడ్డి



ఖబరస్తాన్‌ను ప్రారంభిస్తున్న అభినయ్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని ప్రాధాన్యత వైసీపీలో ముస్లింలకు తగిన ప్రాధాన్యత ఇస్తూ వాళ్ళ సంక్షేమానికి కట్టుబడి వారి అభ్యున్నతకు జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని వివి మహాల్ రోడ్డులోని ముస్లింల శ్మశానవాటిక ఖబరస్తాన్ ను 39 లక్షలతో ఆధునికరించి గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై కమిషనర్ అతిథి సింగ్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్, తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్ధి భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు తగిన ప్రాధాన్యత వైసిపి ప్రభుత్వంలోనే కనబడుతున్నదన్నారు. రానున్న కాలంలో ముస్లింల అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ 39 లక్షలతో ముస్లింల శ్మశాన వాటికలో అవసరమైన షెడ్డును, కాంపౌండ్ గోడలు నిర్మించడం, ఆర్చ్ తో కూడిన షెడ్డును, ఫెవర్స్ నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, కో ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహేబ్, ఖాదర్ భాష, కార్పొరేటర్ నరేంద్ర, మునిసిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయ కుమార్ రెడ్డి, నాయకులు హాజి ఫరీద్, మౌలనా ఇబ్రహీమ్ హాస్మీ, ముస్తీ సమీవుల్లా, ఏటిజే మాళిక్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ చోటూ బాయ్, చానూ బాయ్, దినేష్ రాయల్ పాల్గొన్నారు.

### కుప్పం ఇంజనీరింగ్ కళాశాల
# విధ్యార్థులకు జాతీయ స్థాయి బహుమతులు



విద్యార్థులకు బహుమతులను అందచేస్తున్న దృశ్యం

**కుప్పం,మేజర్‌న్యూస్:...**కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.ఇ.ఇ విభాగంలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమిళనాడులో గల తంబై పెరియార్ గవర్నమెంట్ ఇన్ స్టూట్ ఆఫ్ టెక్నాలజి, వేలూరు కళాశాలలో 27-02-2024 వ తేదీన నిర్వహించిన నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియమ్ కార్యక్రమంలో పా ల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను గు ర్తించి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ సర్వీసెస్ కంపెనీ, మేనేజర్ బి. ఉమాశంకర్ చేతుల మీదగా పేపరు ప్రెజెంటేషన్ కుగాను జి. జయ చంద్ర మరియు కె. మునిసాయి విద్యార్థులకు ప్రథమ బహుమతి మరియు టెక్నికల్ క్విజకు గాను జి. జయ చంద్రకు ప్రథమి బహుమతి మరియు జెఏఎంకు గాను సి.యస్. మహేష్ బాబుకు ప్రధమ బహుమతి, ఆర్. సోహన్కు ద్వితీయ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంతో పాల్గొనందుకు విద్యార్థులను కళాశాల చైర్మన్ బిసి. నాగరాజు, వైస్ చైర్మెన్ డా. యన్. సునీల్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ డా. యస్. సుధాకర్ బాబు , 2.ఇ.ఇ విభాగ అధిపతి డా. వి. శేఖర్ మరియు ఉపా ధ్యాములు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో, యూనిట్ 20 స్పెషల్ క్యాంప్ ను చంద్రగిరి మండలం బుచినాయుడుపల్లి గ్రామంలో గురు వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ విద్యావతి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఎస్ పి ఎం వి వి, తిరుపతి, సర్పంచ్ ఎం రవి నాయుడు, తాటి రామ్మూర్తి నాయుడు, మహిళా గ్రామ సచివాలయం మహిళా పోలీస్ త్రివేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.కే రుక్మిణి, లేఖ రమణి, హాజరై ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. అనంతరం ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, శారీరక పరిశుభ్రత, క్రమశిక్షణ, వంటి అనేక విషయాలపై అవగాహన కల్పించి, పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

### జీడీ నెల్లూరు వైసీపీ సమన్వయకర్తగా కృపా లక్ష్మి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మీని నియ మిస్తూ వైసిపి అధిష్టానం బుధవారం రాత్రి ప్రకటన విడుదల చేసింది. దీంతో ముచ్చ టగా మూడో సారి వైసిపి అధిష్టానం నియోజకవర్గంలో మార్పు చేసినట్లు అయింది. మొదటగా రెడ్డప్పను, తదుపరి ఉప ముఖ్యమంత్రి నారా యణస్వామిని, ప్రకటించిన అధిష్టానం తదుపరి జాబితాలో నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మిని ప్రకటించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇటీవల ప్రకటించిన జాబితాలో గంగాధర నెల్లూరు నుంచి టిడిపి అభ్యర్థిగా డాక్టర్ థామస్ ను నియమించడం తెలిసిందే. బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించడం తరువాయే.

### డిగ్రీ కళాశాల విద్యార్థులకు
## ఫైనాన్షియల్ లీడ్ పై అవగాహన




అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిత్తూరు జిల్లా లీడ్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరీష్ విద్యార్థులకు ఫైనాన్షియల్ లిటరసీ వారోత్సవాలలో బాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీతా విజయులు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరగాళ్ల నుండి అప్రమత్తంగా వుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కళాశాల అధ్యాపక బృందం మరియు బ్యాంక్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### మార్చి 2న డయల్ యువర్ ఈవో

**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమలలో డయల్ యువర్ ఈవో కార్యక్రమం మార్చి 2వ తేదీ శనివారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

# చెరువులను నాశనం చేస్తే ఊరుకోం : శంకర్ యాదవ్

### చెరువుల సంరక్షణలో శంకర్ యాదవ్ సేన ముందుంటుంది ... బడి సుధా యాదవ్ ఆమరణ నిరాహార దీక్షలో శంకర్ యాదవ్ ఎమ్మెల్యే పై విమర్శలు



సన్మానిస్తున్న దృశ్యం

**తిరుపతి రెవిన్యూ, మేజర్‌న్యూస్ :** భావి తరాల భవిష్యత్ మేలుకోరే యువ నేత బడి సుధా యాదవ్‌కు యాదవ సేవా సంఘం టిడిపి యువనేత ,శంకర్ యాదవ్ యువసేన తరపున పూర్తి మద్దతు ప్రకటించడంతోపాటు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై రాష్ట్ర యాదవ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ యువ నేత శంకర్ యాదవ్ యువసేన అధ్యక్షులు శంకర్ యాదవ్ ఘాటు విమర్శలు చేశారు.తుమ్మలగుంట చెరువు సంరక్షణకై బడి సుధా యాదవ్ గురువారం పుదిపట్ల వద్ద ఆమరణ నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శంకర్ యాదవ్ దీక్ష శిబిరం వద్దకు చేరుకొని బడి సుధా యాదవ్ కు పూర్తి మద్దతు పలికారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి శంకర్ యాదవ్ మాట్లాడుతూ చెరువులను నాశనం చేయడం ద్వారా మనిషి మనుగడకే ప్రమాదకరం ఏర్పడు తుందన్నారు. ఏడాది పాటు కురిసిన వర్షపు నీరు చిన్నచిన్న పిల్ల కాలువల ద్వారా చిన్న చెరువులకు చేరుకుం టుందని, ఆ చిన్న చెరువుల నుండి వర్షపు నీరు పెద్ద చెరువులకు చేరుకొని పెద్ద కాలువల ద్వారా సముద్రంలోకి చేరుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. అటు పెమట సూర్య రశ్మి ద్వారా పైకి వెళ్లి మేఘాలుగా ఏర్పడి తిరిగి వర్షం వస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉన్న చెరువులను పూడ్చివేయడం బాధాకరమన్నారు. అంతే కాకుండా చెరువుల్లో నీరు ఉండడం వలన చెరువు చుట్టుపక్క ప్రాంతాల ప్రజలకు సాగునీరు తాగునీరు కు కొదవ లేకుండా ఉంటుందన్నారు. లేకుంటే తాగునీరు సాగునీరుకు ఇబ్బందికరమై మానవ మనుగడకే ప్రమాదం ఏర్పడే అవకాశం పూర్తి స్థాయిలో ఉంటుందన్నారు. ఉన్న చెరువులను మరమ్మతులు చేయాలి తప్ప నాశనం చేయడం ఏమిటని ప్రశ్నించారు. తిరుపతి రూరల్ మండల పరిధిలోని చెరువులను అభివృద్ధి చేయాల్సిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వాటిని కాలగర్భంలో కలపడం ఎంతవరకు సమంజసమన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బడి సుధా యాదవ్ కు రాష్ట్ర యాదవ సేవా సంఘం జిల్లా కమిటీ ద్వారా అలాగే టిడిపి యువత ,శంకర్ యాదవ్ యువసేన తరపున పూర్తి మద్దతు పలకడంతో పాటు అతనికి వెన్నంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఇకనైనా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని చెరువులను మరమ్మతులు చేయించి వర్షపు నీటిని స్టోరేజ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. లేనిపక్షంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్ర జిల్లా ప్రజలకు ప్రధానంగా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. మద్దతు పలికిన వారిలో శంకర్ యాదవ్ తో పాటు టిడిపి యువత శంకర్ యాదవ్ యువసేన రమణ యాదవ్ చంద్ర యాదవ్ శీను కొర్లగుంట ముని సాయి గణేష్ యువసేన టిడిపి యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీటీడీ నిత్య అన్నదానం మరింత విస్తరిస్తాం

**- శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో నిత్యాన్నదానం ప్రారంభించిన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టీటీడీ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తరించనున్నట్లు చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చెప్పారు. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయం ప్రక్కన ఉన్న పాత మ్యూజియంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, తిరుమలలో ప్రతి రోజూ లక్ష మంది భక్తులు నిత్యాన్నదాన పథకం ద్వారా భోజనం చేస్తున్నారన్నారు. గతంలో నేను టీటీడీ చైర్మన్‌గా ఉన్నప్పుడు తిరుమల వచ్చిన ప్రతి భక్తుడూ అన్నదానంలో భోజనం చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అదే సమయంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద కూడా నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రస్తుతం తిరుమలలో తరిగొండ వెంగమాం అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్, పిఏసిలు తదితర ప్రాంతాల్లో భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు తెలిపారు. టీటీడీ చైర్మన్‌గా శ్రీ గోవిందరాజు స్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. శ్రీ గోవిందరాజస్వామి ఆలయం వద్ద ప్రతి రోజు ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు రెండు వేల మంది భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేసనట్లు తెలిపారు. భవిష్యత్‌లో ఈ అన్నదాన కార్యక్రమాన్నిమరింతగా విస్తరిస్తారించనున్నట్లు వివరించారు. అనంతరం చైర్మన్, ఈవో కలిసి భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. టీటీడీ అందిస్తున్న అన్నప్రసాదాల రుచి, నాణ్యత గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, జేఈవో వీరబ్రహ్మం, ఎఫ్‌ఎ అండ్ సిఎవో బాలాజి, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్వో డా.తలారి రవి, డెప్యూటీ ఈవోలు శాంతి, రాజేంద్ర కుమార్, విజివో బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరును టెంపుల్ సిటీగా మారుస్తా

**: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** నారా చంద్రబాబు నాయుడి సహకారంతో తిరుచానూరును టెంపుల్ సిటీగా మారుస్తానని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చేస్తానని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని స్పష్టం చేశారు. తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయితీలో గురువారం "మీ ఇంటి వదకు మీ పులివర్తి నాని", "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పులివర్తి నానికి జనసేన, టీడీపీ కార్యకర్తలు బాణాసంచా పేల్చి గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరించారు. మిని మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులనే కుంటి సాకు చూపించి తిరుచానూరులో కొంతమందికి సంక్షేమ పథకాలు దూరం చేయడం చాలా బాధాకరమని ఆగ్రహించారు. రాజకీయ లబ్ధి కోసం



ప్రజలకు ఇళ్ళ పట్టాలు పంచారు కానీ అవి ఎక్కడ ఉన్నాయో చూపించడం మరిచారని ఎద్దేవా చేశారు. రాబోయే టిడిపి ప్రభుత్వంలో మా అధినేత నారాచంద్రబాబునాయుడు సహకారంతో తిరుచానూరును టెంపుల్ సిటీగా మారుస్తానని స్పష్టం చేశారు. అలాగే తిరుచానూరులో మౌలిక సదుపాయాలపై మరింత దృష్టి సారిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు టిడిపి సీనియర్ నాయకులు నాగూర్ రెడ్డి, రమణా రాయల్ తిరుచానూరు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి , జనసేన తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రాయల్,చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మునిరత్నం రెడ్డి తిరుపతి రూరల్ మండలం బిసి సెల్ అధ్యక్షులు మునికృష్ణారెడ్డి తిరుచానూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, తెలుగు యువత హరే రామ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన, టీడీపీ, వైకాపాలు బీజేపీకి బానిసలు

- ఏపీకి ప్రత్యేక హోదా మాట ఇచ్చి మాట తప్పిన మోదీ
- ప్రత్యేక హోదాకు కట్టుబడి ప్రజల్లోకి కాంగ్రెస్
- మీడియా సమావేశంలో తులసి రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తమ స్వలాభం కోసం రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు టిడిపి జనసేన వైసిపి కేంద్రంలోని బిజెపికి బానిసలుగా మారారని, 2014 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థికలోటు రానివ్వకుండా రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీలతో మూడు వరాలు ఇచ్చామని కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 శ్రీవారి పాదాల చెంత బహిరంగ సభలో ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉన్న మోడీ విభజన ఆంధ్ర ప్రదేశ్ కు 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించి అధికారంలోకి రాగానే మోసం చేశారని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా అమలు చేయాలని కోరితే సాకులు వెతుకుతూ బిజెపి చట్టంలో లేదని దొంక తిరుగుడు వ్యవహారం చేస్తోందని, అసలు దేశంలో ప్రత్యేక హోదా 10 రాష్ట్రాలకు కేంద్రం అమలు చేస్తోందని, ప్రత్యేక హోదా అమలుకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఇస్తే సరిపోతుందని, ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని 2014 మార్చి 1న అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సంతకం చేశారన్నారు. అయితే ప్రత్యేక హోదా ఇవ్వాలంటే చట్టమే కావాలని అడుగుతున్న బిజెపి ఈ పదేళ్ల కాలంలో ఎందుకు చట్టం చేసి ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వలేదు చెప్పాలని డిమాండ్ చేశారు. 14వ ఆర్థిక సంఘానికి, ప్రత్యేక హోదా కు ఎటువంటి సంబంధం లేదు. కానీ ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తే ఉపాధి హామీ పథకం నిధులలో 90 శాతం కేంద్రమే భరిస్తుందని 10 శాతం రాష్ట్రం భరించాలన్నారు. అదే ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో నడిచే పథకాలకు పూర్తి నిధులు కేంద్రమే భరించాల్సి ఉంటుందన్నారు. చట్టం ఎలా ఉన్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలన్న ఆలోచన బిజెపి ప్రభుత్వానికి లేదన్నారు. అందుకే ఈనేళ్లుగా కుంటి సాకులు చెబుతూ ప్రాంతీయ పార్టీలను మభ్యపెడుతున్నాయన్నారు. జనసేన, టిడిపి, వైసిపి పార్టీలు బిజెపి వద్ద బానిసలుగా మారిపోయాయని, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ప్రత్యేక హోదా రావాలని, అది కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఇవ్వగలదన్నారు. ఈ మహాసభకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ వస్తున్నారని తిరుపతి, చిత్తూరు, కడప జిల్లాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో అధికార ప్రతినిధులు గోవర్ధన్ రెడ్డి, దూది రమేష్, పిసిసి సభ్యులు గోపాల్ రెడ్డి, సిద్దయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, పుంగనూరు కన్వీనర్ రామకృష్ణారెడ్డి, లీల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తాడేపల్లిలో సభను చూసి దద్దరిల్లిన జగన్ ప్యాలెస్

**రాష్ట్రాన్ని విధ్వంసంలోకి నెట్టిన జగన్**

**ఇంటింటికి కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్**

**వి.కోట మేజర్ న్యూస్ :** వి.కోట రాబోయే ఎన్నికల్లో రాష్ట్రానికి అత్యంత కీలకమైనవని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గంలోని వి.కోట మండల కేంద్రంలోగురువారం ఆయన ఇంటింటికి తెలుగుదేశం,బాబు ష్యురిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు.ఈ సందర్భంగా వి.కోటలోని దుర్గానగర్,ఈశ్వర్ నగర్,హరిజనవాడ, మసీదు వీధి,బంగ్లాచేను,సాయి గార్డెన్ సిటీల నందు ఆయన పర్యటన సాగించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల ఆయన ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మసీదువిధి నందు ఆయన ప్రజలనుద్దేశించి ప్రశాంగించారు. వైకాపా అక్రమార్కులకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయన్నారు. బుధవారం జరిగిన టీడీపీ జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింటుందన్నారు. టీడీపీ జనసేన చేతులు కలిపింది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదని 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమేనన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలని పిలుపునిచ్చారు.జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారని టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ.5తో భోజనం పెడితే జగన్ రెడ్డి వాటిని సైతం మూయించిన ఓ మూర?పు ముఖ్యమంత్రి అని విమర్శించారు.వైకాపా వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడని ఇలా అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు.వైనాట్ 175 అంటున్న జగన్ రెడ్డి ఏం సాధించాడని ఆయనకు ప్రజలు ఓటు వేయాలని ప్రశ్నించార జాబ్ క్యాలెండర్ ఎక్కడ?, డీఎస్సీ ఎక్కడ?,ఉచిత ఇసుక ఎక్కడ? అని ప్రజలు జగన్ రెడ్డిని నిలదీయాలన్నారు. వైనాట్ పులివెందుల.. పులివెందులలో జగన్ రెడ్డికి ఓటమి తప్పదని ఆయన జోస్యం పలికారు. ప్రజా ప్రయోజనాల కోసం సూపర్ సిక్స్ ప్రవేశపెట్టడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్,రామచంద్ర నాయుడు, రాంబాబు, ధీరజ్, శబరీషు, నారాయణస్వామి,మురుగేష్, హరి, ఇక్బాల్,నాసిర్,గౌస్ పీర్,మూస, జనార్దన్ రెడ్డి,రూహుల్లా, ఉమర్‌లతో పాటు మహిళా విభాగమ అధ్యక్షురాలు శివకుమారి, జయమ్మ, నాగవేణి, బేబీ, జనసేన నాయకులు దిలీప్, బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఏపీలో పరిశ్రమలు అంటే మద్యం బ్రాండ్లా?

**- వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ రవి నాయుడు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం జాబ్ కాలండర్ ద్వారా లక్షల ఉద్యోగాలు ఇస్తానని, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు 22 జే బ్రాండ్ నాసిరకం మద్యం పరిశ్రమలు తీసుకొచ్చి యువత జీవితాలను నాశనం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. యువతకు ఉపాధి కల్పిస్తామని మాట ఇచ్చి నాసిరకం మద్యాన్ని గురువారం ప్రస్తుతం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జే బ్రాండ్లను ప్రదర్శించారు. ఇదేనా వైసీపీ ప్రభుత్వం యువతకు కల్పించే ఉపాధి అని మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి కష్టపడి 22 మద్యం బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ కి తీసుకుని వచ్చి యువతను మత్తుకు బానిసలు చేశారని ఆరోపించారు. ఏపీలో పరిశ్రమల కోసం పెట్టుబడులు తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైందిఅని ఆరోపించారు. పరిశ్రమలు రావడానికి రోడ్లు లేవు.. మౌలిక సదుపాయాలు లేవు మరి పరిశ్రమలు ఎలా వస్తాయి జగన్ రెడ్డి..? ప్రశ్నించారు. రాబోవు ఎన్నికల్లో ఉపాధి కల్పించే కంపెనీలను తీసుకువచ్చే వారికి మొట్టమొదట ఓటు అర్హత పొందిన యువత ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న వైసీపీ మంత్రులు మీరు ఏ అభివృద్ధి కార్యక్రమం చేశారో ఏపీలో చూపించండి..అందుకు చర్చించడానికి మేము సిద్ధం రాష్ట్రం 2014 19లో ఏ అభివృద్ధి జరిగింది 19- 24 మధ్యలో ఏం నాశనం అయిందో వివరించడానికి మేము సిద్ధం.అని సవాల్ విసిరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్తగా ఓటర్లుగా నమోదైన వారు మెరుగైన సలహాలను వీడియోల రూపంలో పంపితే బెస్ట్ గా ఎంపికైన ఒకరికి రెండు లక్షల రూపాయలు ప్రైజ్ గా ఇస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న లిక్కర్ దందా మొత్తం విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి కను సన్నల్లోనే జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనారు మహేష్ యాదవ్, తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు హేమంత్ రాయల్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట వాసు, తెలుగు యువత కరణం సందీప్, రంజిత్ నాయుడు, వెంకటేష్ యాదవ్, శ్రీరామ్ బాబి, దిలీప్ రాయల్, లోకేష్ రాయల్, సంతోష్ రాయల్, గోపి, శివ, రవి, జయ కుమార్ పాల్గొన్నారు.

# టీడీపీకి అశోకరాజు రాజీనామా...

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీకి 1983 నుండి విధేయుడుగా కష్టించానని, పలుమార్లు నియోజకవర్గ అభ్య ర్థిత్వాన్ని ఇస్తానని ఆశ చూపిన అధిష్టానం ఈ సారి కూడా ప్రజా వ్యతిరేకత ఉన్న వ్యక్తికే టికె ట్టు కట్టబెట్టడంతో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన కార్యనిర్వాహక కార్యదర్శి బాధ్యతకు రాజీనా మా చేస్తున్నానని పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరిం గ్ కళాశాల చైర్మన్ కొండూరు అశోక రాజు ప్రకటించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని ఇస్తానని ప్రకటించినప్పు డల్లా ఎవరో ఒకరికి టికెట్ కట్టబెట్టడం జరుగుతోందని,2019 లోనూ ఆశించినా చివరి నిముషంలో గాలిభా ను ప్రకాష్‌కు టికెట్ కేటాయిస్తే వారి సొంత కుటుంబంలోని వ్యక్తులే టికెట్టు భానుకు ఇవ్వ వద్దని, భా నుకు ఎన్నికల్లో పని చేయవద్దని ఫోన్లు చేశారని, పైగా సొంత పార్టీ లో భాను అంటే పట్టని వారు ఎన్నికలలో గెలుపు కోసం పనిచేయక పోవడంతో 2700 ఓట్లతో ఓటమి పాలయ్యారు. ఈ ఓటమికి కారణం గా పని చేసిన వారిని దూషించారు. గడచిన ఐదేళ్లలో ఇన్చార్జిగా బాధ్య తలు తీసుకున్న భాను చేసిన కార్యక్రమాలు ఫైల్యూర్ అయ్యాయి. భానుకు టికెట్ కేటాయిస్తే మా ఆయన ఆత్మ శాంతిం చదు అని చంద్రబాబుకే చెప్పారన్నారు. సం ఘ విద్రోహ చర్యలతో పరిచయాలు ఉన్న వ్యక్తి, స్మగ్లింగ్ చేసేవారితో సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి భాను గురించి నగరిలో ఉన్న ప్రజ లకు తెలుసు. ఈ నేపథ్యంలో నగరిలో తాను మినహా ఉన్న సీనియర్ నాయకులతో కూడా భానుకు టికెట్ ఇచ్చే వ్యవహారంపై పార్టీ అధిష్టానం ఎటువంటి చర్చలు జరపకుండా



ఏకపక్షంగా సీటు కేటాయించారన్నారు. పార్టీ లో ఉంటే ఒకవేళ అపజయం చవిచూస్తే దా నికి అందర్నీ బాధ్యులను చేస్తూ నిందలు మో యాల్సిన పరిస్థితి వస్తుందని ముందుగా రాజీ నామా చేస్తున్నానన్నారు. రాజీనామాకు గల కారణాలను పూర్తి వివరాలతో పార్టీ అధ్యక్షు లు చంద్రబాబుకు పంపుతానని స్పష్టం చేశారు. ఏ పార్టీలో చేరుతానో వారంలో స్పష్టం చేస్తానన్నారు.

## ఎవర్ గ్రీన్ "సువేగా మోపెడ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో మిగిలిన ఏకైక వాహనం..చాలా ఏళ్ళగా ఈ సువేగా వాహనాన్ని చూస్తు న్నా.. నేటి అత్యాధునిక టెక్నాలజీని కలి గిన ద్విచక్ర వాహనాలతో పోటీ పడుతూ తిరుగుతున్న ఈ సువేగా గురించి కొన్ని వివరాలు మిత్రులకు చెప్పాలని నిన్న బాలాజీ కాలని వద్ద వాహన యాజమా నితో ముచ్చటించాను. ఆ విషయాలు మీ కోసం.. 1980 దశకంలో సువేగా వాహనం తెలియని వారు ఉండరు.. తిరుపతికి సమీ పంలో రేణిగుంట రోడ్డులో ప్రస్తుతం కృష్ణ తేజ కాలేజ్ ఉన్నటువంటి సముదాయమే ఒకప్పటి మోపెడ్స్ కంపెనీ.. ద్విచక్ర వాహనాలకు ప్రసిద్ధిగాంచినటువంటి ఈ మోపెడ్స్ కంపెనీలో త యారైనటి మోడల్ వాహనమే సువేగా పేరుకు తగ్గట్టుగానే సువేగంతో ఆ రోజుల్లో దూసుకుపోయేది ఈ బండి.. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీకి చెందినటెలిఫోన్ ఆపరేటర్‌గా పనిచేస్తూ రిటైర్ అయిన 84 ఏళ్ల వయసు కలిగిన ఎం. గోవిందరాజు గారు 45 సంవత్స రాల నుండి ఈ వాహనాన్ని వినియోగిస్తున్నారు.. ఇప్పటికే తిరుపతి వీధుల్లో ఈ సువేగా పై రయ్.. రయ్.. మంటూ. తిరుగుతున్నారు. 1980లో రూ.5,600లు చెల్లించి ఈ వాహ నాన్ని కొనుగోలు చేశారని చెప్పారు. ఈ వాహనానికి శాశ్వత మెకానిక్ తిరుపతి జబ్బర్ లేఔట్‌ఏ నవాపే లో ఉన్న 74 ఏళ్ల కోదండం .



## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణ మున్సిపల్ కొత్త కమిషనర్‌గా నాగేశ్వరరావు పదవి బాధ్య తలు స్వీకరించారు. నూతనముగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్‌ను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, పాలక వర్గ సమక్షంలో మున్సిపా లిటీ పాలకవర్గ సభ్యులు కలిసి సాదర స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## కోదండరామస్వామివారి ఆలయంలో 2 నుంచి విశేష ఉత్సవాలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కోదండ రామాలయంలో మార్చి నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. మార్చి 2, 9, 16, 23, 30వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణుల మూ లవర్లకు అభిషేకం నిర్వహిస్తారు.మార్చి 10న అమావాస్య సందర్భంగా ఉదయం 8 గంటలకు సహస్ర కలశాభిషేకం చేపడతారు. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనసేవ జరుగనుంది. మార్చి 19న పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యా ణం జరుగనుంది. సాయంత్రం 5.30 గంటలకు స్వామి, అమ్మవారిని తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల గుండా శ్రీరామచంద్ర పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా తీసుకెళతారు. సాయంత్రం 6.30 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. 25న పౌర్ణమి సందర్భంగా ఉద యం 8.30 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంట లకు ఆలయ నాలుగు మాడ వీధుల నుంచి శ్రీరామచంద్ర పుష్కరిణి వరకు తిరుచ్చి ఉత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు ఆస్థానం చేపడతారు.

## రెండు కార్లు ఢీ తప్పిన ప్రాణాప్రాయం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆమినిగుంట పం చాయతీ కడియాల కుంట వద్ద చౌడేపల్లి నుండి తిరుపతి వైపు వెళ్తున్న రెండు కార్లు ఢీ కొన్నాయి. రెండు వాహనాలు గురువారం ఉదయం 9.30 నిమిషాలకు ఒకదాని తర్వాత ఒకటి ముందు, వెనక వెళ్తుండగా కడియాల కుంట వద్ద చెరువు మలుపులో స్పీడ్ బ్రేకర్‌ను గమనించిన హోండా కారు డ్రైవర్ సడన్ బ్రేకు వేయగానే వెనకాలే వస్తున్న గ్జైలో కారు ముందర కారును ఢీ కొంది. ఈ ప్రమాదం లో ఎవ రికి ఎటువంటి గాయాలు కాలేదు. హోండా కారు డిక్కి నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదం తెలుసుకున్న పోలీ సులు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్



## వీధి కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి

**-10 గొర్రెలకు తీవ్ర గాయాలు - దాదాపు రూ.10 లక్షలకు పైగా నష్టం**

**సోమల, మేజర్ న్యూస్:** మండలంలోని నంజంపేట గొల్లపల్లెకు చెందిన రెడ్డప్ప యాదవ్‌కు చెందిన గొర్రెల దొడ్డిలో వీధి కుక్కలు బుధవారం రాత్రి ప్రవేశించి 10 గొర్రెలను చంపివేసి,10 గొర్రెలను తీవ్రంగా గాయ పరిచాయి.ఉదయాన్నే మేతకు తోలుకు పోవడానికి దొడ్డి లోకి వెళ్లిన రెడ్డప్ప వాటిని చూసి తీవ్ర మనోవేధనకు గురైయ్యాడు.దాదాపుగా రూ.10 లక్షల వరకు నష్ట పోయాడని ఆవేధన వ్యక్తం చేశాడు.విషయం తెలుసుకున్న పెద్ద ఉప్పరపల్లె పశు వైద్యాధికారి డాక్టర్ చం దన ప్రియ సంఘనా స్థ లాన్ని సందర్శించి గాయ పడ్డ గొర్రెలకు కుట్లు వేసి వాటికి సరైన చికిత్స అందజేశారు. మిగిలిన గొర్రెలకు కూడా పెరుగు మందు ఇతర ఇంజెక్షన్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.





## ఎస్‌పీఎంవీవీకి నౌషీన్ అలీ సందర్శన

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎంఎస్ నౌషీన్ అలీ, ఇంగ్లీష్ లాం గ్వేజ్ అండ్ ఎడ్యుకేషన్ ఔట్‌రీచ్ కోఆర్డినేటర్, పబ్లిక్ డిప్లొమసీ విభా గం యు.ఎస్ కాన్సులేట్, హైదరాబాద్, వైస్ ఛాన్సలర్ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డి భారతి రిజిస్ట్రార్ శ్రీ పద్మా వతి మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎన్.రజని, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ బృందంతో యు.ఎస్.ఎ లోని విశ్వవిద్యాల యాలలో చదువుకోవడానికి అధ్యాపకులు విద్యార్థులకు నిధుల అవ కాశాలు, వారి గురించి పంచుకున్నారు. ఉపాధ్యాయులు భాషా సాహిత్య పరిశోధకులకు పాఠ్యాంశాలను మెరుగుపరచడం ఆంగ్ల అభివృద్ధిని సులభతరం చేసే ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ ఫ్యాకల్టీతో ఇం గ్లీష్ లాంగ్వేజ్ ఫెలో ప్రోగ్రామ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్పెషలిస్ట్ ప్రోగ్రా మ్ గురించి కూడా ఆమె చర్చించారు. ప్రొఫెసర్ భారతి, వైస్ ఛాన్సలర్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అవకాశాలను అందించడం, భా షా నైపుణ్యాలను మెరుగుపరచడం అధ్యాపకులు విద్యార్థులకు ప్ర పంచవ్యాప్త బహిర్గతం చేయడానికి యుఎస్‌ఎలోని ప్రభుత్వ విశ్వ విద్యాలయాలతో విశ్వవిద్యాలయాన్ని అనుసంధానించడంలో తన ఆసక్తిని పంచుకున్నారు. ప్రొఫెసర్ రజనీ, రిజిస్ట్రార్ విద్యార్థుల మార్పిడి కార్యక్రమాల కోసం ఎస్‌పిఎమ్‌వివిని గుర్తించాలని నౌషీన్ అలీకి తన కోరికను తెలియజేశారు. సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ (సిఐఆర్) డీన్ ప్రో.పి.విజయ లక్ష్మి విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాలు నిపుణుల ఉపన్యాసాలపై వర్చువల్ సెషన్‌లను నిర్వహించాలని ఎంఎస్ నౌషీన్ అలీని అభ్యర్థించారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కుమార్తె
# కృపాలక్ష్మిని ఆదరించండి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** గంగాధర్ నెల్లూరు వైఎస్‌ఆర్ పార్టీ అభ్యర్థిగా కృపా లక్ష్మి అధిష్టానం ప్రకటించడంతో రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన కుమార్తె గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా నిర్ణయించడంతో, తన కోరికను మన్నించి తన కుమార్తెకు రాజకీయ భవిష్యత్తును కల్పించిన ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. తమ కుమార్తెకు పార్టీ సీటు కేటాయించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, మిథున్ రెడ్డికి, సజ్జల రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఆదరించిన నాయకులు కార్యకర్తలకు, తమ కుమార్తెకు కూడా ఆదరించాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

## శ్రీ గాడిచర్ల హరి సర్వోత్తమరావు జీవితం నేటి తరానికి ఆదర్శం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** గాడిచర్ల హరి సర్వోత్తమ రావు జీవితం నేటి తరానికి ఆదర్శ మని అనంతపురం శ్రీ కృష్ణదేవ రాయలు విశ్వవి ద్యాలయం విశ్రాంత విసి ప్రొ. కుసుమ కుమారి చెప్పారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర కేంద్ర గ్రంథాల యం పరిశోధనా కేంద్రం ఆధ్వ ర్యంలో గాడిచర్ల శ్రీ సర్వోత్తమరావు 64వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొ. కుసుమ కుమారి మాట్లాడుతూ, గ్రంథాలయ ఉద్యమాన్ని, వయోజన విద్య గొప్పతనాన్ని గురించి తెలియజేసిన గొప్ప వ్యక్తి హరి సర్వోత్తమరావు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్వేత సంచాల కులు భూమన్ మాట్లాడుతూ, గ్రంథాలయ విశిష్టత గురించి గాడిచర్ల వారి ఔన్నత్యాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. వారి స్ఫూర్తితో శ్వేత గ్రంథాలయం డిజిటలైజేషన్ గ్రంథాల సేకరణ చేస్తోందన్నారు. అనంతరం రాజమండ్రికి చెందిన గౌతమీ గ్రంథాలయంకర్త సన్నిధాన నరసింహశర్మ మాట్లాడుతూ, హరి సర్వోత్తమరావు గొప్ప స్వతంత్ర్య సమరయోధుడని, కష్టపడి స్వాతంత్ర్యం సాధించుకున్న మన భూమిని మనం గౌరవించాలని, స్వతంత్ర్య యోధుల స్ఫూర్తిని మర్చిపోకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటీ చరిత్ర విభాగం వి శ్రాంత ఆచార్యులు రామచంద్రా రెడ్డి, ఎస్వీ కేంద్ర గ్రంథాలయం పరి శోధనా కేంద్రం అధికారి డా.పుల్లారెడ్డి, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, ఎస్‌పిడబ్ల్యు మహిళా కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలు నిర్వహణకు ప్రత్యేక చర్యలు



**సోమల, మేజర్‌న్యూస్:** సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి 1వ తేదీ నుండి జరగనున్న ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు ఎలాం టి ఒత్తిడికి లోను కాకుండా పరీక్ష రాసి మంచి ఫలితాలు సాధించాలని ఎస్ఐ వెంకట నరసింహులు కోరారు. గురువారం కళాశాలలో విద్యా ర్థులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటిస్తూ పరీక్ష ప్రారంభానికి ముందే హాజరై బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని, పరీక్షల నేప థ్యంలో కళాశాల పరిధిలో 144 సెక్షన్ విధిస్తారని, పరీక్ష కేంద్రానికి 500 మీటర్ల దూరంలో ఎటువంటి జిరాక్స్ సెంటర్లు గానీ దుకాణాలు గానీ పరీక్ష జరిగేటప్పుడు తెరవరాదని, ముఖ్యంగా లౌడ్ స్పీకర్ల ద్వారా ప్రకటనలు చేయడం పాటలు వేయడం అనౌన్స్మెంట్లు చేయకూడదని తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## జాతీయ స్థాయి కల్చరల్ ఫెస్ట్ విరించి - 2కె24 బ్రోచర్, వెబ్‌సైట్ టీజర్‌ల ఆవిష్కరణ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో , 2024 ఏప్రిల్ 3 4 తేదీల్లో జాతీయ స్థాయి కల్చరల్ ఫెస్ట్ విరించి - 2కె24ని నిర్వహిస్తుంది. ఇందులో ఎస్ఓఈటి, ఎస్పియంవివి యొక్క అన్ని విభాగాలు వివిధ ఈవెంట్స్ మిస్ విరించి, స్వరగా, నాట్యం, బ్లైండ్ బ్రష్, స్టాండ్ ఉప్ కామెడీ షో, ట్రెడిషనల్ డ్రెస్ కాంపిటీషన్ మొదలైనవి నిర్వహిస్తాయి. దీనికి సంబంధించి విసి ప్రొఫెసర్.డి.భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్. ఎన్.రజని,ఎస్ ఓఈటి డైరెక్టర్ ప్రొఫెసర్ పి.మల్లికార్జున గురువారం, బ్రోచర్, వెబ్‌సైట్ టీజర్‌లను విడుదల చేశారు. రెండు రోజులపాటు యూనివర్సిటీలో పండగ వాతావరణంలో జరగనున్న కల్చరల్ ఫెస్ట్ కు దేశంలోని పలు విశ్వవిద్యాలయాల నుంచి విద్యార్థులు హాజరు కానున్నారు. అందులో భాగంగా గురువారం పోస్టర్ ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలని తమ ప్రతిభను చూపించాలని విసి భారతి తెలిపారు. విరించి - ఆర్గనైజింగ్ కమిటీ: 2కె24 కన్వీనర్- ఆర్. ప్రియదర్శిని, ఈ సి ఈ విభాగం, కో-కన్వీనర్ ఎం .పల్లవి, ఈఈఈ విభాగం, స్టూడెంట్ కన్వీనర్లు - డీ. షహరా బాను( సిఎస్ఈ), ఎం.ఎస్.విష్ణు తేజ (ఈ సి ఈ), పి.మేఘన(ఈ ఈ ఈ), వి.మౌష్మి చౌదరి( ఎంఈసిహెచ్) ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు వి.సరస్వతీ బాయి(సిఎస్ఈ), పి.ప్రభు తపస్విని,(ఈ సి ఈ), పార్ధవి సాయి శ్రీ టీ, (ఈఈఈ),పి.వింధ్య, (ఎం ఈ సి హెచ్), ఎన్.రామ జ్యోతి,( బి ఎస్ హెచ్).ఈ కార్యక్రమం విజయవంతం అవ్వాలి అని కన్వీనర్లు కో కన్వీనర్లు కోఆర్డినేటర్లు పిలుపునిచ్చారు.

## ఓటమి భయంతో సీఎం జగన్ రెడ్డి తల్లడిల్లి పోతున్నారు

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకిటీల సురేంద్ర కుమార్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం, జన సేన పార్టీకు ఉమ్మడిగా బుధవారం తాడేపల్లిగూడెం నందు నిర్వహించిన సభ దిగ్విజయం కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఓటమి భయంతో తల్లడిల్లి పోతున్నారన్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకిటీల సురేంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ వైకాపాలో ఉన్న అవినీతి పరులైన వారిపై తెదేపా జనసేన పార్టీలు ఉమ్మడిగా పోరాడుతున్నాయి అని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలు అత్యంత కీలకమని ఇందులో భాగంగా ఐదు కోట్ల మంది ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని ఉద్దేశం తోనే టీడీపీ, జన సేన పార్టీల పొత్తు ఏర్పాటు చేసుకుని ప్రజా సంక్షేమం కోసం పోరాడుతున్నాయన్నారు.

## తెలుగు పండిట్‌కు ఘనంగా వీడ్కోలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** స్థానిక ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ అయిన దేవదానం పదవి విరమణ చెందడంతో ఉన్నత పాఠశాలలోనే ఆయనకు ఘన సన్మానం లభించింది ఈ సందర్భంగా ఏర్పా టుచేసిన సభను ఉద్దేశించి పలువురు ప్రసంగిస్తూ పదవీ విరమణ వయసుకే కానీ మనసుకు కాద న్నారు. తెలుగు పండితుడు దేవదానం పాఠశాల విద్యాభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తి బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ ప్రధానోపాధ్యాయులు నాగరాజ రెడ్డి ఈశ్వర్ రెడ్డి మురళి పాఠశాల తో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైష్ణవి దేవి ఆలయాన్ని సందర్శించిన శ్రీశైలం స్వామిజీ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్ల గ్రామంలో నూతనంగా గ్రామ పెద్దలు వినోద్‌కుమార్ నిర్మించిన మాతా వైష్ణవి దేవి ఆలయాన్ని శ్రీశైలం జగద్గురు ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పూజశ్రీ ప్రతాప్ స్వామిజీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామం లోని మహి ళలు అమ్మవారికి పూజలు చేసి,ప్రత్యేక నైవేద్యాలు సమ ర్పించారు. గ్రామ పెద్దలు అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేక అలంకరణలు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణంలా మారింది. అమ్మవారిని దర్శించుకోవడానికి చుట్టుప్రక్కల గ్రా మస్తులు పోటెత్తారు. గ్రామ పెద్దలు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

# ఓటమి భయంతో బలిజలపై టీడీపీ దాడి

**- దాడి చేస్తే చూస్తూ ఊరుకోం**
**- టీడీపీ నేతలకు వైఎస్ఆర్సీపీ నేతల హెచ్చరిక**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల నేపథ్యంలో బలిజలు ఆత్మీయ నదస్సుకు సన్నాహాలు చేస్తుంటే చూసి ఓర్వలేక తిరుపతిలో టీడీపీ ఓటమి తప్పదన్న భయంతో వైఎస్ఆర్సీపీ బలిజ నేతలపై టీడీపీ నేత నరసింహ యాదవ్ తమ్ముడు కృష్ణయాదవ్ పాటు కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడడం దుర్మార్గమని వైఎస్ఆర్సీపీ యువజన నేత పసుపులేటి సురేష్, జేసీఏ అధ్యక్షుడు బాలిశెట్టి కిషోర్ తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ బలిజ నేతలపై టీడీపీ నేతల దాడిని తీవ్రంగా ఖండించారు. తిరుపతి నగర అభివృద్ధి చేపట్టడంతో పాటు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న చరిత్ర భూమన కుటుంబానిదేనన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో బలిజ అభ్యున్నతికి కాంక్షిస్తూ బలిజలందరూ ఐక్యత చాటుతూ అభివృద్ధికి మార్గదర్శకుడైన అభినయరెడ్డి మద్దతు కల్పించే దశగా చర్చించేందుకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. తిరుపతి నగరంలో అత్యధిక శాతం ఉన్న బలిజలు ఏకమైతే టీడీపీ ఓటమి తప్పదనే అందోళనతో టీడీపీ నేతలు కులం పేరుతో రెచ్చగొట్టి ఆందోళనలు రేకెత్తించే ప్రయత్నాలకు పాల్పడుతున్నారన్నారు. రాజకీయంలో గెలుపు ఓటములు సహజమన్న స్ఫూర్తిని తీసుకొని ప్రజా బలాన్ని కూడగట్టడంలో చేతకాక, ప్రజాధరణ కోల్పోతున్నామన్న అక్కసుతో వైఎస్ఆర్సీపీ బలిజలపై కుట్ర పూరిత దాడులకు దిగడం టీడీపీ నేతల దిగజారుడు తనానికి నిదర్శమన్నారు. ప్రశాంతమైన తిరుపతి నగరంలో ఇదే రీతిలో ఎన్నికల వేళకులాల పేరుతో దూషిస్తూ రెచ్చగొట్టి మభ్యపెట్టే ప్రయత్నాలకు దిగుతున్నారన్నారు. ఏళ్ల తరబడి టీడీపీలో నున్న మీరు కార్పొరేటర్ కూడా గెలవలేదంటే మీ రాజకీయ చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసునన్నారు. బలిజలపై దాడులు మానుకోవాలని మరోసారి ప్రయత్నిస్తే ఖబడ్దార్ కృష్ణయాదవ్ అంటూ వారు హెచ్చరించారు. బాధితుడు 3వ వార్డు వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు వెంకటేష్ రాయల్ మాట్లాడుతూ వృత్తిపరంగా మెకానిక్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా వైఎస్ఆర్సీపీ నేతగా వార్డు ప్రజల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు. తన షాపులో మద్యం తాగాలని చెప్పి షాపు వద్దకు వచ్చి కావాలనే తనను కులం పేరుతో దూషిస్తూ నీకు రాజకీయాలెందుకురా అంటూ టీడీపీ నేత కృష్ణయాదవ్ దాడికి దిగారన్నారు. ప్రజా మన్ననలు పొందే దేవలేక ప్రజలకు సేవలు చేసే తనపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. మరో మారు దిగజారుడు తనానికి పాల్పడితే గుణపాఠం తప్పదని హితవు పలికారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ తమ్ముడు గణేష్, హరినాథరెడ్డి, అనిల్ రాయల్, ధనశేఖర్, సురేష్ రాయల్, వెంకటేష్రవు, కుమార్ రాయల్, సూరి రాయల్ పాల్గొన్నారు.

## వైభవంగా లక్షకుంకుమార్చన



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని, దిగువపల్లిలో వెలిసిన బోయకొండ గంగమ్మ దేవస్థానంలో ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి ఆద్వర్యములో అత్యంత వైభవంగా లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో ఉభయదారులుగా 50 మంది దంపతులు పాల్గొని వారి అభీష్టసిదికి పూజ చేసి అమ్మవారి కృపకు పాత్రులైనారు. తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాధ రెడ్డి కుటుంబ సభ్యులు విచ్చేసి లక్ష కుంకుమార్చన పూజ నందు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన ఉభయదారులకు, భక్తాదులకు ఉచిత అన్నదానం చేశారు. వీరికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు పవన్ కుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి చంద్రమౌళి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**బోయకొండ గంగమ్మను దర్శనం చేసుకున్న పెద్దిరెడ్డి కవితమ్మ**



శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ దర్శించుకున్నారు ఆమెను చైర్మన్ నాగరాజు రెడ్డి ఈవో చంద్రమౌళిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు అనంతరం కుంకుమార్చనలో పాల్గొన్నారు అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు మెమొంటోలతో సత్కరించారు రాజంపేట చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాల వైకాపా యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా బిజెపి ప్రజాపోరు 2

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రజాపోరు యాత్రను నిర్వహిస్తున్నామని బిజెపి నాయకులు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపుమేరకు, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లే ప్రజా పోరు యాత్ర కార్యక్రమన్ని చేపట్టారు. ఇందులో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం అసెంబ్లీ కన్వీనర్ పొనగంటి భాస్కర్ పర్యవేక్షణలో సెంట్రల్ మండల అధ్యక్షులు పాటిబండ మురళి తో కలిసి పంచముఖ ఆంజనేయ దేవాలయం, నాలుగు కాళ్ల మండపం, గోవింద రాజుల స్వామి గుడ, రైల్వే స్టేషన్ నేతాజీ రోడ్డు కూడలి వద్ద ప్రజాపోరు సాగింది.



## శ్రీకాళహస్తికి రెండవ ఆర్టీసీ బస్టాండ్‌కి అనుమతి మంజూరు చేయండి

**- ఎంజీఎం గ్రూపు సంస్థల అధినేత జి మల్లికార్జున నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్‌గా మిద్దెల హరిని ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు శ్రీకాళహస్తి పట్టణం రోజురోజుకు విస్తరించడం వలన ప్రజల రద్దీ ఈ విధంగా పెరిగింది, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీకాళహస్తి ప్రముఖులు విద్యాసంస్థల అధినేత మిద్దెల హరిని ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి మిద్దెల హరి దంపతులను శ్రీకాళహస్తి శ్వర స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి ఎంజీఎం గార్డెన్ నుంచి సేకరించిన రుద్రాక్ష మాలనుకి బహుకరించారు. ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూప్ చైర్మన్ మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తికి క్యాబినెట్ ర్యాంక్ కలిగిన ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ గా రావడం హర్షించదగినదని శ్రీకాళహస్తికి పెరుగుతున్న ట్రాఫిక్ ని దృష్టిలో ఉంచుకొని శ్రీకాళహస్తికి తూర్పున ఉన్న 100 అడుగులు బైపాస్ రోడ్డు కి ఆనుకొని ఉన్న పది ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఆర్టీసీ బస్టాండ్ ను నిర్మించే విధంగా అనుమతి మంజూరు చేస్తే అటు సత్యవేడు, సూళ్లూరుపేట, నాయుడుపేట పిచ్చా టూర్ కి ఆరు లైన్ల రోడ్డు దగ్గరగా అందుబాటులో ఉండి శ్రీకాళహస్తి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. అందులకు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి మాట్లాడుతూ తప్పకుండా మంజూరు చేస్తానని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దల హరి మాట్లాడుతూ తిరుపతి జిల్లా కలెక్టరేట్ , జిల్లా పోలీస్ ఎస్పీ ఆఫీస్, ఇతర జిల్లా ఆఫీసులు కూడా శ్రీకాళహస్తి సమీపంలో ఐసర్, ఐఐటి కాలేజ్ సమీపాన వస్తున్నాయి అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. శ్రీకాళహస్తి అభివృద్ధి చెందుతున్న నగరంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అన్ని విధాలా తోడ్పాటు అందించి శ్రీకాళహస్తి వాసిగా రుణం తీర్చుకుంటానని తెలియజేశారు.

# ప్రత్యేక హెూదా ఏ లక్ష్యంగా నేడు కాంగ్రెస్ సభ

**తిరుపతి వేదికగా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల... కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణం పై నేతల దృష్టి**

**హాజరుకానున్న ఏఐసీసీ జనరల్ సెక్రటరీ సచిన్ పైలెట్,పిసిసి చీఫ్ షర్మిల... బహిరంగ సభ ఏర్పాట్లు పర్యవేక్షించిన కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్**



**(తిరుపతి ప్రతినిధి,మేజర్ న్యూస్) :** ఎ న్నికలు సమీపిస్తున్నవేల ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రానికి ప్రత్యేక హెూదా అంశం మరో సారి తెరమీదకు వస్తోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజాక్షేత్రంలో నిలదీసేందుకు ప్రతిపక్ష పార్టీలు సిద్ధమవుతున్నాయి. అందులో భాగంగానే ప్ర త్యేక హెూదాయే ప్రధాన అంశంగా నేడు తిరుపతి వేదికగా కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఎస్ వి యు పరిధిలోని తారకరామా క్రీడా మైదా నంలో శుక్రవారం సాయ ంత్రం 4 గంటలకు నిర్వహించను న్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు ఏఐసిసి ప్ర ధాన కార్యదర్శి స చిన్ పైలె ట్, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,కేంద్ర మాజీ మం త్రులు జేడి శీలం, డాక్టర్ చింతా మోహన్, పల్లంరాజుతోపాటు సిడబ్ల్యుసి సభ్యులు రఘు వీరారెడ్డి,గిడుగు రుద్ర రాజు, మాజీ ఎంపీ కను మూరి బాపిరాజు, తులసీ రెడ్డి హాజ రుకానున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ గత కొన్ని రోజులుగా పిసిసి అధ్యక్షురాలు షర్మిల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తిరుపతి బహిరంగ సభలో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ పునర్ని ర్మాణం, ప్రత్యేక హెూ దా, విభజన హామీల అమలుపై ప్రధానంగా నేతలు ప్ర సంగించనున్నారు. వీటితోపాటు వచ్చే ఎన్నికల్లో రా ష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చేలా, పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేలా ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయనున్నారు. ఇదిలా ఉండగా తిరుపతిలో శుక్రవారం సాయంత్రం నిర్వహి ంచే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు తిరుపతి చిత్తూరు ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఆ పార్టీ నాయ కులు కార్యకర్తలు హాజరయ్యేలా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుపతి తారకరామ క్రీడా మైదా నంలో చేపడుతున్న బహిరంగ సభ ఏర్పాట్లను గురు వారం సాయంత్రం ఆ పార్టీ నాయకులు కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్, పార్టీ నాయకులు గిదు గు రుద్రరాజు, తులసీ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయ కురాలు, సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చింతా నీనా, తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి స్వయంగా పరిశీలించారు.

## రఘునాథ్ సేవలు ప్రశంసనీయం



**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్–** గాయకునిగా, గురువుగా, స్వరకర్తగా అన్నమాచార్య సంకీర్తనల వ్యాప్తికి విశేష కృషి చేసిన అన్నమాచార్య ప్రాజెక్ట్ గ్రేడ్–1 కళాకారుడు బొమ్మిశెట్టి రఘునాథ్ సేవలు ప్రశంసనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. రఘునాథ్ పదవీ విరమణ సందర్భంగా గురువారం అన్నమాచార్య కళామందిరంలో ఏర్పాటుచేసిన అభినందన సభకు ఎస్వీ సంగీత కళాశాల మృదంగ అధ్యాపకుడు తిరుపతి ఎం. సుధాకర్ అధ్యక్షత వహించగా, డా? మేడసాని మోహన్, గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్, చిన్నంగారి రమణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాఎం ఆకెళ్ల విభీషణశర్మ, పూర్వ సంచాలకులు మునిరత్నంరెడ్డి, ఆచార్య దక్షిణామూర్తిశర్మ, టిటిడి విజిలెన్స్ అధికారి బాలిరెడ్డి. ప్రాజెక్ట్ నిలయవిద్వాంసులు ఆనందభట్టర్, గురజాడ మధుసూదనరావు, పరిమళ రమేష్ టిటిడి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకటేష్, సిఐటియు నాయకుడు కందారపు మురళి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. మూడు దశాబ్దాల పాటు దేశ విదేశాల్లో అన్నమాచార్య సంకీర్తనలను ప్రచారం చేయడమే గాక, అనేక కీర్తనలను తనదైన రీతిలో స్వరపరచి వందలాది మంది శిష్యులకు నేర్పిస్తూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని అభినందించారు. ఈ సందర్భంగా రఘునాథ్ దంపతులను నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, కళాకారులు ఘనంగా సత్కరించారు.

## హత్య కేసు లో నిందితులు అరెస్ట్..



**తిరుపతి (అర్బన్) ఫిబ్రవరి 29 (మేజర్ న్యూస్)...** ఈనెల 25 ఆదివారం పట్టపగలే శ్రీనివాస మంగాపురం–కాలూరు మధ్య ప్ర ధాన రహదారి లోనే కాబాల చంద్రశేఖర్ రెడ్డి హత్య జరిగిన విష యం విధితమే.పాత కక్షల వల్లే తోడబుట్టిన అన్న తమ్ముడిని హత్య చేసినట్లు తిరుపతి రూరల్ పోలీసులు తేల్చారు.చంద్రశేఖర్ రెడ్డి తన కుమారులకు ఆదివారం నారాయణ స్కూల్ వద్ద కలిసి వస్తుండగా దారిలో అటకాయించి అతి దారుణంగా హత్య చేశారు.తిరుపతి బొమ్మగుంట లో నివాసం ఉంటున్న ఏ –1 రామ్మోహన్ రెడ్డి ప్రధాన నిందితుడు. (రౌడీ షీటర్),ఏ–2 పురుషోత్తం రెడ్డి.ఏ–3 యోగి,ఏ–4 మైనర్ బాలుడు, చింతకాయల విధికి చెందిన యువకుడు ఉన్నా రు.హత్యకు ఉపయోగించిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో కూడా నేరాలకు పాల్పడిన వీరిపై పలు కేసులు ఉన్నాయి. నలుగురు నిందితులను తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ అరెస్టు చేశారు.

**యువత మేల్కొండి..**
**అభివృద్ధి చేసే అభినయ్ ను ఆదరించండి**

**మా మొదటి ఓటు అభినయకే**
**కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం నేతలు**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...గతంలో ఏ ప్రభుత్వము చేయని విధంగా రెండు సంవత్సరాల్లో తిరుపతి చేస్తూ మెట్రో నరాలకు దీటుగా అభివృద్ధి చేస్తున్న తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డిని ఆదరించాలని వైసిపి యువజన విభాగం నేతలు పిలుపునిచ్చారు. గురువారం వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నా మొదటి ఓటు అభినయ్ అన్నకే అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి యువ నాయకులు పసుపులేటి సురేష్, ఉదయ్ వంశి, వాసు యాదవ్, అరుణ్ యాదవ్ విచ్చేసి ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులందరూ మన ఓటు అభివృద్ధికే వేయాలి, మన ఓటు డబ్బులకి, కులాలకు ఓటుకాదు తిరుపతి నగరాన్ని అభివృద్ధి చేసిన అభినయ్ కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రామన్న ఎన్నికల్లో సరైన వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎంచుకోవాలని, తిరుపతి నగరంలో ఎంతో అభివృద్ధి చెందిందని విద్యార్థులు అందరూ కూడా మేము కళ్ళతో చూస్తున్నామని, మా ఓటు అభినయ్ అన్నకే అని విద్యార్థులందరూ ముక్తకంఠంతో తెలియజేశారు.2024లో భూమన అభినయ్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని, తిరుపతి నగరంలో ఉన్న విద్యార్థులు అంతా కూడా అభినయ్ అన్న వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వినయ్, అనిల్ రెడ్డి, బండి నాగరాజు, వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు ముని, నరేష్, నాగేంద్ర, పవన్ పాల్గోన్నారు.

# టిడిపి జనసేన సభతో తాడేపల్లి ప్యాలెస్ వణుకు

**రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేన టిడిపి పొత్తు ...కులాల మధ్యచిచ్చు పెట్టేందుకు వైసీపీ కుట్ర**
**అన్ని కులాలకు తగిన ప్రాధాన్యం టిడిపి తోనే ...ఎన్నికల్లో గెలిచేందుకే ఆలయాలలో వైసిపి దోపిడీ**
**ఎన్నికల్లో ఓటమి కోసమే వైసీపీ సిద్ధం : టీడీపీ నేతలు**




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...బుధవారం జరిగిన జనసేన టిడిపి సభతో తాడేపల్లి ప్యాలెస్, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల గుండెల్లో వణుకు పుట్టిందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు కోరిన టీడీపీ, జనసేన కూటమినీ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. తాడేపల్లిగూడెంలో నిన్న జరిగిన జెండా సభ విజయవంతమైందన్నారు. రాష్ట్రంలో ఏమి జరుగుతుందో నిన్న సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, చంద్రబాబు స్పష్టంగా చెప్పారని, ప్రతిపక్షాలను టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించి రాజ్యమేళాలను చూస్తే పతనం తప్పదని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజల అనుభవిస్తున్న బాధలు, దుఃఖాలు మానసిక శోభకు గురై ప్రజలందరూ ఏకమై రా కదలిరా సభలతో చైతన్యవంతమై నిజం గెలవాలి సభలతో నిజం గెలవాలి అనే నమ్మకంతో, యువగలం సభలతో రాష్ట్ర ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి ని ఇంటికి సహకరింప ఎందుకు సిద్ధమయ్యారని విమర్శించారు.రాష్ట్రంలో జరిగే ఎన్నికలు వన్ సైడ్ జరగబోతుందని 135 నుండి 145 స్థానాలు టిడిపి జనసేన, కూటమి విజయం సాధిస్తుందన్నారు. ఇప్పటికే వైసీపీలోని ఎమ్మెల్యేలు టిడిపి, జనసేన లోకి రావాలని ఎదురు చూస్తున్నారని ఎన్నికల కోడ్ రాగానే వెళ్ళిపోయింది కు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. టిడిఆర్ బండ్ల కుంభకోణం కేవలం తిరుపతి కే పరిమితం కాలేదని రాష్ట్రవ్యాప్తంగా పెద్దపెద్ద నగరాల్లో జరిగాయని వీటిపై రానున్న టిడిపి, జనసేన ప్రభుత్వ హయాంలో విచారణ చేపట్టి నిజాలు నెగ్గు తెలుస్తామన్నారు. తిరుపతి నగరంలో రోజురోజుకీ గుండాయిజం, రౌడీయిజం సృతిమించిందని యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్నారని ప్రతి విషయాన్ని గుర్తుపెట్టుకొని గుణపాఠం నేర్పుతామన్నారు. ఉమ్మడి జిల్లాలోని టీటీడీ ,శ్రీకాళహస్తి ,కాణిపాకం దేవస్థానములో రాజకీయ లబ్ధి కోసం తైయిలాలు ప్రకటించడాని తప్పు పట్టారు. విధ్వంసప్పాలనకు స్వస్తి పలికి టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులను రాష్ట్ర భవిష్యత్తు ,అభివృద్ధి, సంక్షేమం, యువత కోసం, గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు మీడియా కోఆర్డినేటర్, శ్రీధర్ వర్మ, రాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్ యాదవ్, నగర టిడిపి ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, జగన్నాథం మనోహర్ ఆచారి, రాజయ్య, సందీప్ పాల్గొన్నారు.

# 29 కోట్లుతో శివం టు శివం రోడ్డుకు భూమి పూజ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమాలు చేశారు,శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మిద్దెల హరి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రజలు ఎంతో నమ్మకంతో 40 వేల మెజార్టీతో నన్ను గెలిపించాలని వారి రుణం తీర్చుకునే అవకాశం నాకు వచ్చిందన్నారు. అందులో భాగంగానే శ్రీకాళహస్తి అభివృద్ధికి ఈ కరోనా కష్టకాలంలో నా ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మీ అందరికీ సేవ చేసానని అన్నారు. అలాగే నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగా ఈరోజు ఒక మహెూన్నత కార్యక్రమంకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. శ్రీకాళహస్తి ఆలయం దిన దిన అభివృద్ధి చెందుతూ రోజుకు సుమారు 30 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆలయం పరిసరాలు మరియు నాలుగు మడ వీధుల్లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండడంతో ఎటు పోవాలో తెలియక దిక్కుతోచని పరిస్థితులతో ప్రజలు ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు దానిలో భాగంగానే ఈ శివం 2 శివం రోడ్డు ఏర్పాటు చేస్తే శ్రీకాళహస్తి ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలు తీరిపోతాయని ఈ మహా యజ్ఞానికి నాంది పలికామన్నారు. అందరి సహకారంతో ఈరోజు నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. ఆలయం పైన శ్రీ కనకదుర్గమ్మ ఆలయం పైన మహిళా భక్తులు అత్యధిక సంఖ్యలో వెళుతున్నారు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేరుగా చూసి మహిళా భక్తులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని వారి ముక్కులను తీర్చుకోవాలని ప్లాట్ఫారం విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. శ్రీకాళహస్తి ఆలయానికి సమీపంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది ఎడమ కరకట్ట ఇదివరకే 11 కోట్లతో ఫ్లోడ్ వాల్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. దానిపైన సుంద్రీకరణ పనుల చేపట్టి గాట్లను ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేశామన్నారు.గత 30 సంవ త్సరాలుగా ఓ కుటుంబం కబంధహస్తాల లో శ్రీకాళహస్తి నలిగిపోయిందని ఈనాడు దానికి స్వస్తి పలుకుతూ ప్రజలు మాకు అవకాశం ఇచ్చామన్నారు ప్రజల రుణం తీర్చుకోవడం కోసం ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. బొజ్జల కుటుంబం గత 30 సంవత్సరాలుగా ప్రజల దగ్గర ఓట్లు వేసుకొని స్వార్థ ప్రయోజనాల కోసం హైదరాబాద్ వెళ్ళిపోయి వ్యాపారాలు చేసుకుంటూ శ్రీకాళహస్తి నియోజవర్గానికి తీవ్ర అన్యాయం చేశామన్నారు. ఈరోజు ఎన్నికల అనగానే కుటుంబం మొత్తం దిగిపోయి డ్రామాలు ప్రారంభించామన్నారు. కుంకుంభరిన పట్టుకొని ఉండమ్మా బొట్టు పెడతామంటూ పిలవని పేరంటానికి నాటకాలు చేస్తున్నారు వెళ్లి ఓట్ల కోసం నాటకాలు చేస్తున్నారన్నారు. బొజ్జల సుధీర్ రెడ్డి నాన్ లోకల్ అని నేను లోకల్ అని నేను లోకల్ అని ఎప్పుడూ మీకు ఎప్పుడు మీకు అందుబాటులో ఉండే మనిషిని నేనొక్కడినేనని మీ అందరి ఆశీర్వాదాలు నాపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం బోర్డు మెంబర్స్, జనార్ధన్ రావు పవర్, గుమ్మడి బాలకృష్ణయ్య,మిల్క్ సొసైటీ చైర్మన్ మధుసూదన్ రావు,వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, చంద్రయ్య శెట్టి, నందా, భాస్కర్, బుజ్జి మేస్త్రి, కంట ఉదయ్ కుమార్, శివకుమార్ యాదవ్, పాలమంగళం రవి,సాగీరాభి, రుశేంద్రమని, ధనలక్ష్మి, ఇంద్రజ, గణేష్, పసల కృష్ణయ్య,గాడిపాకుల కిరణ్ పాల్గొన్నారు.

# మెథడాలజీపై జాతీయ వర్క్ షాప్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సెంటర్ ఫర్ ఇన్-సర్వీస్ టీచర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ మెథడాలజీ అనే అంశంపై జాతీయ సంపుటి విశ్వవిద్యాలయంలో రెండు వారాలు పాటు జరిగే జాతీయ వర్క్ షాప్ గురువారం ప్రముఖ రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం పూర్వ కులపతులు, ప్రొఫెసర్ పరమేశ్వర నారాయణ శాస్త్రి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి, శిక్షావిభాగం విభాగాధ్యక్షులు ప్రొ.పి.నాగముని రెడ్డి (రిటైర్డ్)తో కలిసి జ్యోతి ప్రజ్వాలను చేసి ఆరంభించారు. అనంతరం ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఆర్.చంద్రశేఖర్ సెంటర్ ఫర్ ఇన్ సర్వీస్ టీచర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి వెంకట్రావు వర్క్ షాపు ఉద్దేశాన్ని వివరించారు. ప్రత్యేకించి పరిశోధన విద్యార్థులు ఉన్నారో వారు చేస్తున్న రీసెర్చ్ లో క్వాలిటీని సంపాదించి, మంచి పరిశోధనలు సమాజానికి అందించాలన్నారు. విద్యార్థులు ముందుకు సాగాలంటే ఈ రీసెర్చ్ మెథడాలజీ అంటే ఏమిటి అనేటువంటి విషయాన్ని పూర్తిగా తెలుసుకొని, తద్వారా వారి రీసెర్చ్ వర్క్ చేయాలన్నారు. ముఖ్యవక్త ప్రొఫెసర్ పరమేశ్వర నారాయణ శాస్త్రి మాట్లాడుతూ శిక్షాశాస్త్రంలో ఎన్నో నిగూఢమైనటువంటి అంశాలు నిక్షిప్తమై ఉన్నాయని, ఆ అంశాలను రీసెర్చ్ ద్వారా భావివిద్యార్థులు పరిశీలించి బయటకు తీసుకురావాలని వివరించారు. సంస్కృత శాస్త్రంలో శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన ఎన్నో అంశాలు ఉన్నాయని, అటువంటి ఆధునిక సమాజానికి ఉపయోగపడే విషయాలను విద్యార్థులు వారి రీసెర్చ్ ద్వారా పరిశీలించి సమాజానికి అందించాల్సిన అవసరం ఉందని వివరించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పూర్వ శిక్షావిభాగ అధ్యక్షులు పి నాగముని రెడ్డి ఎడ్యుకేషనల్ రీసెర్చ్ మెథడాలజీ అనే అంశం పైన వివరించారు. ఎడ్యుకేషనల్ రీసెర్చ్ మెథడాలజీ అనేటువంటిది ఒక చాలా విశిష్టమైనటువంటి అంశం అని అందులో అనేక విషయాలు నిక్షిప్తమై ఉన్నాయన్నారు. అధ్యక్షులు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృత శాస్త్రం అనేటువంటిది జ్ఞాన-విజ్ఞానానికి మూలమని, వైజ్ఞానిక అంశాలను నేటితరం విద్యార్థులు బాగా పరిశీలించి వాటిలో ఉన్నటువంటి శాస్త్రీయతను, వైజ్ఞానికతను నేటి తరానికి అందించాలన్నారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ మెథడాలజీ అనే అంశము చాలా విస్తృతమైన అంశమని అందులో ఉన్న విషయాలను విద్యార్థులు బాగా తెలుసుకొని తద్వారా వారు మంచి పరిశోధన చేయాలని ఆకాంక్షించారు. స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొఫెసర్ ఎన్.లతా ధన్యవాదభాషణం చేశారు. సభా సంచాలకులుగా ఎడ్యుకేషన్ విభాగం అధ్యక్షురాలు ప్రొఫెసర్ కె.కాదాంబిని వ్యవహరించారు. ఈ జాతీయ వర్క్ షాప్ కి అడిషనల్ కోఆర్డినేటర్స్ గా డా.జి.ఉమా నరసింహమూర్తి, డా.జయంత్ నునియ, డా.ఆలోక్ మండల్, డా.ఎమ్.అదెన్న నాయక్, డా.లక్షణ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని విశ్వవిద్యాలయంలోని ఆచార్యులు, విభిన్న విభాగాల ఆచార్యులు, స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్చి 16న జాతీయ లోక్ అదాలత్

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మార్చి 9వ్ తేదీ జరుప తలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ ను మార్చి 16వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి పగడాల శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. 16న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో సివిల్ ,క్రిమినల్ , బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ పెండింగు మరియు ఫ్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కు న్యాయవాదులు, పోలీసు వారు, బ్యాంకు వారు మరియు కక్షిదారులు అందరూ సహకరించాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడిన కేసులలో రాజీ పడితే ఇరు పార్టీలు గెలిచినట్లే అని తెలిపారు. ఈ లోక్ అదాలత్ తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని మరియు లోక్ అదాలత్ అవార్డు అప్పీలు లేని అంతిమ తీర్పు అని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జ్ పేర్కొన్నారు.

## జి జేయంను గెలిపించడమే మా లక్ష్యం

### నియోజక వర్గం ముస్లింలు



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజక వర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ ను గెలిపించడమే తమ లక్ష్యం అని ముస్లిం నాయకులు తెలిపారు. గురువారం బీ వీ రెడ్డి కాలనీ నందు గల గురజాల జగన్ మోహన్ నివాసం నందు నియోజకవర్గం లోని ముస్లిం నాయకులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ సామాజిక సేవ దృక్పథం కలిగిన గురజాల జగన్ మోహన్ ను అత్యంత మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. అనంతరం జి జే యం మాట్లాడుతూ నియోజకవర్గం లోని ముస్లిం సోదరుల అభివృద్ధికి కృషి చేస్తానని, తెలిపారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని గెలిపించి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పోరాడుతామన్నారు.

## తిరుమల శ్రీవారి దర్శనానికి 6 గంటలు సమయం

తిరుమల మేజర్ న్యూస్ : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తుల సంఖ్య తగ్గింది. ప్రస్తుతం స్వామి వారి దర్శనానికి 6 గంటల సమయం పడుతోంది. దీనికోసం వైకుంఠం క్యూకాంప్లెక్స్ లోని 2 కంపార్ట్మెంట్లలో సర్వ దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. ఇదిలా వుండగా బుధవారం ఒక్క రోజే 66,915 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. అదే సమయంలో 20,784 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం చేసుకున్న భక్తులు తమ కానుకలను శ్రీవారి హుండీ ద్వారా సమర్పించడంతో రూ.3.87 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది.

# సూర్య ఘర్ పథకాన్ని వినియోగించుకోండి




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకానికి వినియోగించుకొని 3 యూనిట్లు ఉచిత విద్యుత్తును పొందాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ముని సుబ్రమణ్యం అన్నారు. గురువారం వెంకట గిరి 12వ వార్డులో వికసత్ భారత్ సంకల్ప యాత్రను చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ముని సుబ్రహ్మ ణ్యం, అసెంబ్లీ కన్వీనర్ ఎస్.ఎస్.ఆర్ నా యుడు పాల్గొనగా మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఉజ్వల యోజన, విశ్వకర్మ యోజన, జన్ దన్ యోజన, దీన్ దయాల్ అంత్యో దయ యోజన, అటల్ పెన్షన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, కిసాన్ సమ్మన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను వాటి ప్రయో జనాలను ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలం దరికీ తెలియజేసే విధంగా అధికారులు చూసుకోవాలన్నారు. అర్హులైన పేదలందరికీ కేంద్ర సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అది ప్రభుత్వ అధికారుల విధి అని తెలియ జేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ కార్డులను, నరేంద్ర మోడీ క్యాలెండర్లు, మోడీ తొమ్మిదేళ్ల పాలన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి అండగా నిలిచి మోడీ ప్రభుత్వాన్ని తీసుకురావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వయ్యావురు వెంకట రమణయ్య, ఉపాధ్యక్షులు మెరువ రవిబాబు, దక్కిలి మండల అధ్యక్షులు కొల్లూరు బాలకృష్ణ నాయుడు, పట్టణ మహిళా మోర్చ అధ్యక్షురాలు లక్ష్మీ, ప్రధాన కార్యదర్శులు యామల రత్నం, గుర్రం వెంకటరత్నం, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, దక్కిలి వెంకటరమణయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీసాయి సుధా కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం తిలక్ రోడ్లో ఏర్పాటు చేసిన ఉచిత రెటీనా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి పాల్గొని కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మధుమేహం, ఉన్న వారిలో



దయాబెటిక్ రెటినోపతి అనే కంటి వ్యాధి వస్తుందని వివరించారు. ఇలాంటి వారికి రక్తంలో చక్కెర స్థాయి రెటినాలోని రక్తనాళాలను దెబ్బతీస్తుందని గుర్తు చేశారు. రెటీనా అనేది కంటి లోపల భాగంలో కాంతి సెన్సిటివ్ భాగం అని తెలిపారు. దయాబెటిక్ రేటినో పతి ప్రారంభ దశలో దృష్టి సాధారణంగా ప్రభావితం కాదన్నారు. రెటినోపతి అభివృద్ధి చెందుతున్నప్పుడు దృష్టి ప్రభావితం కావచ్చని తెలియజేశారు. చాలా కాలం పాటు నిర్లక్ష్యం వహిస్తే కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. దయాబెటిక్ ఉన్నవారు ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాలన్నారు. అదేవిధంగా మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుకున్నట్లయితే దయాబెటిక్ రెటినోపతి భార్యను పడకుండా ఉండవచ్చు అన్నారు. కంటి చూపు కోల్పోకుండా కాపాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది హి మబిందు, గీత, సునీత ,మహేష్ పాల్గొన్నారు.

## జయహెూ వాల్మీకి సమావేశాన్ని జయప్రదం చేయండి

**కుప్పం, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా మదనపల్లిలో మార్చి 3వ తేదీ జరిగే జయహెూ వాల్మీకి రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కుప్పం వాల్మీకి సంఘం నేత సురేష్ పేర్కొన్నారు. జయహెూ వాల్మీకి సమావేశానికి కుప్పం నియోజకవర్గ నలుమూలలతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి వాల్మీకి సోదరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చడంతో పాటు వాల్మీకి కులస్తుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు.



# సహాయ కమిషనర్ గోవర్ధన్ సేవలు మరువలేనివి..

### - ఘనంగా పదవీవిరమణ కార్యక్రమం

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ పి.గోవర్ధన్ సేవలు మరువలేనివని మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ కొనియాడారు. సహాయ కమిషనర్ గోవర్ధన్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం గురువారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... పురపాలక శాఖ పరిధిలో 38 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించడం సామాన్య విషయం కాదన్నారు. శేషజీవితం సాఫీగా సాగిపోవాలని ఆకాంక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ... చిత్తూరు నగరపాలక సంస్థలో సహాయ కమిషనర్గా గోవర్ధన్ గొప్ప సేవలు అందించారని కొనియాడారు. హెల్త్ అసిస్టెంట్ గా, సానిటరీ ఇన్స్పెక్టర్గా, సూపర్వైజర్గా, పురపాలక కమిషనర్గా, ప్రస్తుతం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ గా విధులు నిర్వహించి, అత్యుత్తమ సేవలు అందించాలని కొనియాడారు. సహాయ కమిషనర్ పి. గోవర్ధన్ సేవలను డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, ఇతర శాఖల అధికారులు, తిరుపతి కార్పొరేషన్ అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ తరపున మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్లు సహాయ కమిషనర్ గోవర్ధన్ దంపతులను గజమాల, శాలువతో సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. అనంతరం నగర పాలక సంస్థ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, వివిధ విభాగాల తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇటీవల ఉద్యోగ విరమణ చెందిన నగరపాలక డ్రైవర్ నటరాజన్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఎంఎం గోపి, ఆర్ఓ గోపాలకృష్ణ వర్మ, ఎంఈ గోమతి, ఏసిపీ రామకృష్ణుడు, ఎంహెచ్వో డా. లోకేష్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## తిరుమలలో మార్చి 2న డయల్ యువర్ టీటీడి ఈవో

**తిరుమల మేజర్ న్యూస్ :** తిరుమల కేంద్రంగా టీటీడీ నిర్వహిస్తున్న డయల్ యువర్ ఈవో కార్యక్రమం మార్చి 2వ తేది ఉంటుంది. ఆరోజు (శనివారం) ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో ఈ కార్యక్రమం జరుగనుంది. ఇందులో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. దీనికోసం 0877 2263261 ఫోన్ నంబర్ టీటీడీ కేటాయించింది. తద్వారా భక్తులు తమ సమస్యలు, సలహాలు సూచనలు తెలపవచ్చని టీటీడి కోరింది.

## తుమ్మలగుంట చెరువు అన్యాక్రాంతం పై... బడి సుధా యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష...

**చంద్రగిరి మేజర్ న్యూస్:** వందలాది ఎకరాలకు సాగునీరు అందించే తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట లోని చెరువును అన్యాక్రాంతం చేయడంపై ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సమాధానం చెప్పాలని ఓబీసీ పోరం రాష్ట్ర కన్వీనర్ బడి సుధా యాదవ్ డిమాండ్ చేశారు. చెరువు కన్యాక్రాంతంపై బడి సుధా యాదవ్ గత రెండు రోజుల క్రితం తిరుపతి రూరల్ పోలీసులకు, అలాగే తిరుపతి ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. మిస్సయిన చెరువును 48 గంటల్లో వెతికి పెట్టాలని డిమాండ్ చేశారు. అయితే అధికారులు సుధా యాదవ్ వినతిపత్రంపై పట్టించుకోకపోవడంతో అమరణ నిరాహార దీక్షకు దిగారు. తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి సర్కిల్లో రాష్ట్ర ఓబిసి ఫోరం కన్వీనర్ బడి సుధా యాదవ్ ఆధ్వర్యంలో అమరణ నిరాహార దీక్షలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వందలాది ఎకరాలకు సాగునీరు అందించే చెరువును అన్యాక్రాంతం చేశారని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. నేను చేస్తున్న నిరాహార దీక్షతో వైసిపి నాయకుల్లో వణుకు మొదలైందని ఆయన పేర్కొన్నారు. పరువు పోతుందని, వారి దోపిడీ బహిర్గతం అవుతుందని నాపై కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గా తాను అక్రమాలకు పాల్పడుతున్నారని బలవంతంగా ఫిర్యాదు ఫిర్యాదు చేయించారని తెలిపారు.ఫిర్యాదు చేసిన వారే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒత్తిడికి తలొగ్గి ఫిర్యాదు చేశామని స్పష్టం చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు.నీచ రాజకీయాలకు వదిలి.. నిజాయితీగా తుమ్మలగుంట చెరువు అన్యాక్రాంతం పై ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి సమాధానం చెప్పాలని సుధాయాదవ్ డిమాండ్ చేశారు.మీ నక్క జిత్తులు, అతి తెలివి తేటలు ప్రదర్శించ వద్దని ఎమ్మెల్యేకు సుధా యాదవ్ హితవు పలికారు.ఎన్ని జిత్తులు పన్నినా ఉద్యమాన్ని మాత్రం ఆపేది లేదని బడి సుధాయాదవ్ స్పష్టం చేశారు.నా గురించి, మీ బాగోతాలు గురించి ప్రజలకు తెలుసునని బడి సుధాయాదవ్ తెలిపారు.




## దేశ శాస్త్ర సాంకేతికలో పురోగతి

**: డిఆర్డిఓ మాజీ చైర్మన్, రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారు డాక్టర్ గుండ్రా సతీష్ రెడ్డి**




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగంలో ఘనమైన పురోగతి సాధించామని డిఆర్డిఓ మాజీ చైర్మన్, రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారు డాక్టర్ గుండ్రా సతీష్ రెడ్డి తెలిపారు. ఏబీఆర్ ఎస్ఎం, వాయిస్ ఆఫ్ తిరుపతి అకడమిషియన్స్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని సెనేట్ హాలులో ఆత్మనిర్భర భారత్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ అనే అంశంపై చర్చ వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డిఆర్డిఓ మాజీ చైర్మన్, రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారు డాక్టర్ గుండ్రా సతీష్ రెడ్డి, సభాధ్యక్షులు గా ఎస్వీయూ ఉపకులపతి ప్రొఫెసర్ వి.శ్రీకాంత్ రెడ్డి, అతిథులుగా ఏబిఆర్ఎస్ఎం జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్, ఏబిఆర్ఎస్ఎమ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రొఫెసర్ సి.వాణి, వాయిస్ ఆఫ్ తిరుపతి అకడమిషియన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 21 వ శతాబ్దంలో శాస్త్ర, సాంకేతిక రంగాలలో భారతదేశం గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఈ శతాబ్దం చివరి కి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్య వక్త డాక్టర్ గుండ్రా సతీష్ రెడ్డి మాట్లాడుతూ రక్షణ రంగానికి సంబంధించి భారత దేశంలో గత పది సంవత్సరాలలో అద్భుతమైన ఆవిష్కరణలు, పరిశోధనలు జరిగాయని రక్షణ పరికరాల కొనుగోలులో విదేశాల పై ఆధారపడటం చాలావరకు తగ్గిందని , సైనిక రంగానికి అవసరమైన అనేకమైన ఆయుధాలను ,పరికరాలను స్వయం శక్తితో దేశీయ పరిజ్ఞానంతో తయారు చేస్తున్నామని తద్వారా కొన్ని వేల కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడు కొన్నామని రక్షణ పరికరాలను విదేశాల నుంచి కొనుగోలు చేసే స్థాయి నుంచి భారత దేశమే విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారతదేశం ఎదిగిందని, 2047 కు స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాలు అయ్యే సందర్భంగా ప్రపంచంలోనే శాస్త్రసాంకేతిక, రక్షణ రంగాలలో భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలిపే బాధ్యత దేశంలో ఉన్నటువంటి యువత పైన ఉందని కావున దేశంలోని విశ్వవిద్యాలయాలు ఉన్నత విద్యాసంస్థలు, శాస్త్ర సాంకేతిక విద్యాసంస్థలు నూతన ఆవిష్కరణలు ,పరిశోధనలు దేశీయ ఆధారంగా స్వదేశీ పరిజ్ఞానంతో చేయాలని తద్వారా శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతీయ కరణ పెరుగుతుందని తెలిపారు. రక్షణ రంగానికి సంబంధించి భారత దేశంలో ప్రస్తుతం విస్తృతమైన పరిశోధనలు జరిగాయని ఆయన చెప్పారు మరియు ప్రపంచ లో ఎం దేశం కూడా భారత్ దేశం పై దాడి చేసే సాహసం చేయలేవని పేర్కొన్నారు. ఏబిఆర్ఎస్ఎం జాతీయ కార్యదర్శి గుంత లక్ష్మణ్ జి మాట్లాడుతూ కరోనా సంక్షోభంలో ప్రపంచమంతా విలవిలలాడగా భారతదేశంలో ప్రజలకు డాక్టర్లు, నర్సులు, శాస్త్రవేత్తలు అండగా నిలబడి అతి తక్కువ వ్యవధిలోనే వ్యాక్సిన్ తయారుచేశారని అన్నారు. ప్రపంచ దేశాల అంచనాలకు భిన్నంగా కోవిడ్ సంక్షోభం నుంచి అతి త్వరగా బయటపడ్డ దేశం భారత దేశమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ ఏం ప్రతినిధులు డాక్టర్ పద్మావతమ్మ, డాక్టర్ రంజని, డాక్టర్ బాలాజీ, డాక్టర్ నరసింహ, డాక్టర్ సంధ్య, తిరుపతిలోని వివిధ ఉన్నత విద్యాసంస్థల్లో పనిచేస్తున్న దాదాపు 200 మంది అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుదీర్ఘంగా కాలంగా పనిచేసిన ఉపాధ్యాయుడు జైపాల్ కు అభినందనీయం...

**జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు**



**వి.కోట మేజర్ న్యూస్ :** వి.కోట ఒకే మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా 40 సంవత్సరాలు సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేయడం అభినందనీయమని జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. వి.కోటలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో గురువారం ఏర్పాటు చేసిన బైరుపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పి.జైపాల్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ ప్రభుత్వ ఉద్యోగి బయటి మండలం నుండి ఉపాధ్యాయుడిగా వెనుకబడిన మారుమూల ప్రాంతమైన వి.కోట మండలానికి 40 సంవత్సరాల క్రితం వచ్చి ఇదే మండలంలో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా తన సేవలను అందించి ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది,వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు. వీరి సేవ గుణాన్ని నేటి తరం ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులు పుర ప్రముఖులు జైపాల్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు చంద్రశేఖర్, మురుగేష్ తో పాటు ఉపాధ్యాయులు ఇలియాస్,జయప్ప తో పాటు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబరాన్ని తాకిన ఆవుల పబ్బం జాతర



**చౌడేపల్లి మేజర్ న్యూస్:** మండలంలో ప్రత్యేకంగా నిర్వహించే పరిగిదొన ఆవుల పబ్బం జాతర వేడుకలు అంబరాన్ని తాకాయి.. గురువారం సాయంత్రం పశు వులను ప్రత్యేకంగా పూజించి గ్రామ పురవీధులలో ఊరేగింపు తీసుకెళ్లి కాటమరాజు గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు పిండి దీపాలు సమర్పించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు పలు సాంస్కృతి కార్యక్రమాలు చాందిని బండ్లు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవు

**భవిష్యత్తు భరోసా లేక యువత వలస బాట**
**టీడీపీ యువనేత పులివర్తి వినీల్**

**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, భవిష్యత్తుకు భరోసా లేక వలస బాట పడుతున్నారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ఆరోపించారు. గురువారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని,



బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన చంద్రగిరి మండలం, బందార్ల పల్లి పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. జనసేన, టీడీపీ ఉమ్మడి జాబితాలోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ప్రతియేటా జాబ్ క్యాలెండర్ తీసుకువస్తానని సిఎం నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేస్తున్నారని మండిపడ్డారు. విద్యాభ్యాసం పూర్తి చేసుకుని 6,17,000 వేల మంది ఏపీ లో ఉద్యోగాలు కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఉద్యోగాలు రాక బ్రతుకు తెరువు కోసం వలస వెళ్లిపోతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి పథకం అమల్లోకి వస్తుందన్నారు. బాగా చదువుకొని, ఉద్యోగం దొరకడం ఆలస్యం ఐతే వారికి.. నెల నెలా నిరుద్యోగ భృతి వస్తుంది. కనీసం ఆ డబ్బుతో వారు తల్లిదండ్రులపై ఆధారపడకుండా.. తమకు ఉపాధి దొరికే వరకూ ప్రయత్నం సాగించే వీలు ఉంటుందన్నారు. ఈసారి నమ్మకంతో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, చంద్రగిరిలో పులివర్తి నానికి భారీ మెజారిటీని ఇవ్వాలని పులివర్తి వినీల్ కోరారు.